
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28,జూన్ 2024 | 16 పేజీలు

## సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

16లో..





# ఒకేసారి రుణమాఫీ

**రుణమాఫీపై అన్నదాతల హర్షం**

**ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు**

**జిల్లాలో రూ.4001 వేల కోట్లకు మించి మాఫీ అయ్యే అవకాశం**

**జిల్లాలో 3.55లక్షల మంది రైతులకు లబ్ధి**

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఒకేసారి రూ.2లక్షల వరకు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఆ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లాలోని రైతుల్లో అనందాన్ని నింపింది. పంట రుణాల మాఫీ, రైతు భరోసా పథకాల గురించి ఈనెల 21వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఒకేసారి రుణ మాఫీ చేయాలని నిర్ణం తీసుకున్నది. 2018 డిసెంబరు 12 నుండి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించింది. ఈ మధ్యకాలంలో రైతులు తీసుకున్న పంట రుణాలను వడ్డీతో లెక్కించి రూ.2లక్షల వరకు మాఫీ చేయనున్నారు.

2లో..






2లో..

## ఆదమరిస్తే అనంత లోకాలకే

**వామ్మో ఇవి రహదారులేనా ?**

**నిత్యం ప్రాణగండంగా మారిన రహదారులు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**నిధులు లేక నత్తనడకన సాగుతున్న రోడ్ల పనులు**

**బిల్లులు రాక చేతులెత్తేస్తున్న గుత్తేదారులు**

**పలుమార్లు టెండర్లు పిలిచినా ముందుకు రాని కాంట్రాక్టర్లు**

భువనగిరి, ప్రభాతవార్త : అడుగులు తీసి .. అడుగులు వేయలేనంత దుస్థితిలో కొన్ని రోడ్లు పరమచెత్తగా తయారయ్యాయి. ప్రభుత్వం యేటా పక్కా రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అధికారుల అలసత్వంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్న విమర్శలు లేకపోలేదు. మారుమూల పల్లె ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడానికి గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేసినా చేసిన పనులకే బిల్లులకు దిక్కుమొక్కు లేదని గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో అనేక అభివృద్ధి పనులు యాదాద్రి భువనగిరి జిల్లాలో అసంపూర్తిగానే ఆగిపోయాయి.

# ఫలించిన ప్రయత్నం





16లో..

**ఆరు లైన్ల పనులకు కేంద్రమంత్రి సానుకూల స్పందన**

**రూ.4వేల కోట్లతో పనులు చేపట్టనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

**బ్లాక్ స్పాట్స్ పనులు చేస్తూనే ఆరు లైన్ల పనుల కొనసాగింపు**

**జాతీయ రహదారిపై ఇక ప్రమాదాలకు చెక్**

ప్రభాతవార్త, సూర్యాపేట: హైదరాబాద్-విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిని ఆరు లైన్లగా విస్తరించచేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఇక ప్రమాదాలకు చెక్ పడనుంది. కొంతకాలంగా రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న ప్రయత్నం ఫలించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలిసి విన్నవించగా సమస్యకు పరిష్కారం దొరికింది.

## యాదాద్రి పవర్‌ప్లాంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

16లో..

మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రిపవర్ ప్లాంట్‌లో సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని మిర్యాలగూడ అర్డీఓ జి.శ్రీనివాస్‌రావుని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అదేశించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి అయన పవర్‌ప్లాంట్‌ను గురువారం సందర్శించారు.

# ఒకేసారి రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి

ఆ పైన ఉన్న మొత్తాలను రైతులు బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. దీనిపై ఆ వర్గాల్లో కొంత ఆందోళన నెలకొంది. ఒక కుటుంబంలో ఐదుగురు పేరిట రూ.లక్ష రుణం పొందితే రూ.5లక్షల వరకు రుణం అవుతుంది. కానీ రూ.2లోల వరకే రుణ పరిమితి ఉంటుందని, రేషన్ కార్డును కూడా అనుసంధానం చేయాల్సి ఉంటుందనే చర్చ సాగుతోంది. కుటుంబాన్ని ప్రామాణికంగా తీసుకుంటారా? లేదా? అనే విషయంపై మాత్రం ఉత్కంఠ నెలకొంది.

జిల్లాలో రూ.4001 వేల కోట్లకు మించి మాఫీ అయ్యే అవకాశం జిల్లాలో సుమారు రూ.4001 వేల కోట్లకు మించి మాఫీ అయ్యే అవకాశాలున్నాయి. 2023-24 వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం సుమారు రూ.1600 కోట్ల వరకు పంట రుణాలను రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యం విధించింది. ఆ మేరకు బ్యాంకర్లు రూ.800 కోట్లకు మించి ఇవ్వలేదు. గతంలో తీసుకున్న పంట రుణాలను సంబంధిత రైతులు రీషెడ్యూల్ చేసుకోకపోవడం వల్ల లక్ష్యం మేరకు రుణాలను బ్యాంకు అధికారులు ఇవ్వలేదు. గత ఏడాదికి ముందు నాలుగేళ్లలో బ్యాంకులకు చెల్లించని రుణాలు రూ.200కోట్లలోపే ఉంటాయని వల్ల లక్ష్యం మేరకు రుణాలకు బ్యాంకు అధికారులు ఇవ్వలేదు. గత ఏడాదదికి ముందు నాలుగేళ్లలో బ్యాంకులకు చెల్లించని రుణాలు రూ.200కోట్లలోపే ఉంటాయని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం కటాఫ్ తేదీని మాత్రమే ప్రకటించింది కానీ, మార్గదర్శకాలను ప్రకటించలేదు. మార్గదర్శకాలు విడుదల చేస్తే కొందరి రుణాలు మాఫీ కాకపోవచ్చని తెలుస్తున్నది. రూ.4001 వేలకోట్ల పంట రుణాల్లో ఒక 5 శాతం వరకు 2 లక్షలకుపైగా పంట రుణాలు తీసుకున్న రైతులు లేకపోలేదు. ఒక రైతు ఒకే భూమిపై వేర్వేరు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నట్లయితే ఎక్కువ మొత్తంలో తీసుకున్న రుణం(వడ్డీతో కలుపుకుని 2 లక్షలు) మాత్రమే మాఫీ చేయనున్నారు. భార్య భర్తల పేరిట వేర్వేరు భూములు ఉన్నట్లయితే ఇద్దరికి రుణ మాఫీ వర్తించనున్నదని తెలుస్తుంది. బంగారు తనఖాపెట్టి తీసుకున్న రుణాలను ఎట్టి పరిస్థితుల్లో మాఫీ చేయరని తెలుస్తున్నది.

### 2018 డిసెంబరు 12 నుండి 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్

రుణమాఫీకి సంబంధించి 2018 డిసెంబరు 12వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 9 వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించారు. రూ.2లక్షల లోపు పంట రుణాలను ఆగస్టు 15 తేదీలోగా మాఫీ చేస్తామని ప్రకటించినట్లుగానే ప్రభుత్వం ఒకే విడతలో రూ.2లక్షలు మాఫీ చేస్తూ మంత్రి వర్గం తీర్మాణం చేయడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ఇప్పటికే బ్యాంక్ అధికారులు వివరాలను ప్రభుత్వానికి అందించారు.

### గత ప్రభుత్వ హయాంలో నాలుగు విడతలుగా

గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష లోపు రుణమాఫీ హామీ ఇచ్చి నాలుగు విడతలుగా మాఫీ ప్రక్రియ చేపట్టింది. 2014 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2018 సెప్టెంబర్ 11వ తేదీ వరకు రుణం తీసుకున్న వారికి వర్తింపజేసింది. తొలి విడతలో రూ.25 వేల లోపు ఉన్నవారికి, రెండో విడత రూ.50వేల లోపు, మూడో విడత రూ.50 నుంచి లక్షలోపు ఉన్నవారికి మాఫీ చేసినా పెద్దగా ప్రయోజనం చేకూరలేదని, రైతుల వడ్డీకే సరిపోయిందనే విమర్శలు వచ్చాయి. జిల్లాలో గత ప్రభుత్వ 2018 డిసెంబరు 11 వరకు తీసుకున్న రుణాల లెక్కల ప్రకారం జిల్లాలో 1,65,300 మంది రైతులకు రూ.1044 కోట్ల 21 లక్షలు వర్తింపజేసింది. ఈ డబ్బులను 2023 నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు మూడు మాసాల ముందు నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించింది. ఇందులో చాలామంది తమ రుణాలను రీషెడ్యూల్ చేసుకున్నారు. వారితో పాటు రీషెడ్యూల్ చేసుకోలేని వారికి రుణ మాఫిని వర్తింపజేయనున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం కటాఫ్ తేదీని 2018 డిసెంబర్ 12వ తేదీని ప్రకటించింది. ప్రతి సీజన్‌లో వడ్డీ సొమ్ము చెల్లించి రుణాలను రెన్యువల్ చేసుకోగా, మొత్తానికే వడ్డీ చెల్లించకుండా తిరిగి రుణాలు తీసుకోలేని వాళ్ల రుణాలు రూ.1000 కోట్ల లోపే ఉండవచ్చని బ్యాంకు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.31వేల కోట్ల వరకు రుణ మాఫీ కానున్నదని ప్రాథమికంగా ప్రభుత్వం అంచనా వేసింది. ఆ లెక్కన జిల్లాలో రూ.4001వేల కోట్ల వరకు పంట రుణాలు మాఫీ కావచ్చని అంచనా వేస్తున్నారు. ఒకేసారి రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేసే విధంగా కేబినెట్‌లో తీర్మానం చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తున్నయి.

### జిల్లాలో 3.55 లక్షల మంది రైతులకు లబ్ది

తెలంగాణ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేయడాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రుణమాఫీ ద్వారా నల్లగొండ జిల్లాలో 3.55 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుంది. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 702.36 కోట్ల వ్యవసాయ రునాలను పొందారు. రుణమాఫీపై ఇప్పటికే బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వానికి లెక్కలను అందించారు. త్వరలో మార్గదర్శకాలు వెలవడనున్నాయి. మార్గదర్శకాలపై మాత్రం రైతుల్లో ఉత్కంఠత నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు మాఫీకి అనర్హులనే ప్రచారం జరుగుతోంది.

# ఫలించిన ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి

కొంతకాలంగా చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. 65 నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు 17 బ్లాక్ స్పాట్స్ గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పనులు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆరు లేన్ల రహదారి నిర్మాణంలో భాగంగా కేంద్ర మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఒకటి రెండు నెలలు ఆరు లేన్ల పనులు ప్రారంభం కానునట్టు కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నాలుగు వేల కోట్ల బడ్జెట్ కూడా కేటాయించనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు కోమటిరెడ్డి స్పష్టం చేశారు. దీంతో ఇక ప్రమాదాలకు చెక్ పడనుంది. రెండు రాష్ట్రాల మధ్య 65వ నెంబర్ జాతీయ రహదారి ఉంది. నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రెండు రాష్ట్రాల మధ్య ప్రధాన రహదారి కావడంతో ఆరు లేన్లుగా మార్చితేనే ప్రమాదాలు తగ్గుముఖం పట్టనున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 65వ నెంబర్ జాతీయ రహదారి విస్తరించి ఉంది. యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో ఈ రహదారి ఉంది. ఆయా జిల్లాల నుండి ఒకవైపు విజయవాడ, మరోవైపు హైదరాబాదు ప్రజలు వివిధ పనుల నిమిత్తము ప్రయాణిస్తుంటారు. ఆరు లైన్లగా విస్తరిస్తే ప్రయాణానికి మరింత సౌకర్యంగా ఉంటుంది. రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి 65వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణపై ప్రత్యేక దృష్టి సాధించి కృషి చేస్తున్నారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో చేసిన ప్రయత్నానికి ఫలితం తక్కింది. ఒకటి రెండు నెలల్లో ఆరు లైన్ల రహదారి విస్తరణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ లోపే బ్లాక్ స్పాట్స్ పనులు పూర్తిగా వించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్, పెదకాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల, టేకుమట్ల, జనగాం క్రాస్ రోడ్, దురాజ్పల్లి జంక్షన్, ముకుందాపురం, ఆకు పాముల, కొమరబండ, కట్ట కొమ్ముగూడెం, మేళ్లచెరువు, శ్రీరంగాపురం, రామాపురం క్రాస్ రోడ్, నవాబుపేట జంక్షన్‌లను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించిన సంగతి తెలిసిందే. వంతెనలతో పాటు, సర్వీస్ రోడ్లు బ్లాక్ స్పాట్స్ వద్ద పనులు చేపట్టనున్నారు. భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా పలుసార్లు కేంద్రమంత్రిని కలిసి విన్నవించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి వెళ్లి ముఖ్యమంత్రితో సహా కేంద్ర మంత్రిని కలవడంతో సమస్యకు పరిష్కారం కలిగింది. పండుగలు, వివిధ పార్టీల భారీ బహిరంగ సభలు నిర్వహించినప్పుడు, శుభకార్యాలు ఎక్కువగా ఉన్నప్పుడు జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోతుంది. ఈ నేపథ్యంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఫోర్ వే చేసినప్పుడు ప్రమాదాల సమస్య తొలగిందని అనుకున్నారు. కానీ జాతీయ రహదారిపై పలుచోట్ల ఘోర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పెద్ద సంఖ్యలో ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య కొలిక్కి వచ్చింది. కొద్ది రోజుల్లో ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆర్టీసీ బస్సుల్లో కల్పించారు. దీంతో బస్సుల సంఖ్య, ప్రయాణికుల సంఖ్య పెరిగింది. రద్దీగా ఉండే జాతీయ రహదారిపై సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు ఆరు లైన్ల రహదారి ఎంతగానో తోడ్పడనుంది. ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు వందల సంఖ్యలో హైదరాబాదు వెళ్లి వస్తుంటారు. తెలంగాణకు చెందిన వివిధ డిపోల బస్సులు నిత్యము విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటాయి. జాతీయ రహదారి వాహనాలతో రద్దీమయంగా మారుతుంది. వాహనాల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ఆరు లైన్ల రహదారి అవసరమని భావించి రాష్ట్ర మంత్రులు చేసిన కృషికి సార్థకత చేకూరింది.

# ఆదమరిస్తే అనంతలోకాలకే

మొదటి పేజీ తరువాయి

పక్కా బీటీ రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు అయిన గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఒక పనికి 12 సార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో సంబంధిత అధికారులు గత్యంతరం లేక చేతులెత్తేసిన దాఖలాలు లేకపోలేదు. ప్రధానంగా గుండాల మండలంలో సూర్యాపేట - జనగామ రోడ్డు నుంచి వయా మరిపెడగ మీదుగా సీతారాంపురం వరకు 5 కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తులకు రూ.117లక్షలు మంజూరు అయిన గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో ఏడు సార్లు టెంటర్లను పిలిచారు. అయితే గుత్తేదారులు ముందుకు రాలేదు. పీడబ్ల్యూ రోడ్డు నుంచి వెల్మజాల, వయా బుజ్జిబావి, రోడ్డు మరమ్మత్తులకు రూ.90లక్షలు, పీడబ్ల్యూ రోడ్డు నుంచి చౌదరపల్లి, వయా పల్లిపాడు మీదుగా నాలుగు కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తులకు రూ.89లక్షలు మంజూరై ఏడుసార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేపట్టడానికి ముందుకు రాలేదు. రామన్నపేట మండల కేంద్రం నుంచి ఎన్నారం వరకు రూ.241 లక్షలు నిధులు మంజూరై 11 సార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాలేదు. ఇదే పరిస్థితి అమ్మనబోలు నుంచి సూరారం వెళ్ళే 7 కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తులకు 147లక్షల నిధులు మంజూరు అయ్యి 12 సార్లు టెంటర్లు పిలిచినా పనుల నిర్వహణకు గుత్తేదారులు ముందుకు రానట్లు సమాచారం. ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లాది రూపాయలు రోడ్ల మరమ్మత్తులకు నిధులు వెచ్చిస్తున్నా పనులు చేసిన గుత్తేదారులకు ఆ బిల్లులు పొందడానికి సవా లక్ష కొర్రీలు ఎదురవుతుండడంతో గత్యంతరం లేక కాంట్రాక్టర్లు చేతులెత్తేస్తున్నారని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలేరు నియోజకవర్గంలో పలు రోడ్లు మరమ్మత్తుల నిమిత్తం రూ.43,830లక్షల నిధులు, భువనగిరి నియోజకవర్గంలో రూ.6,919 లక్షలు, మునుగోడు నియోజకవర్గంలో రూ.2758లక్షలు, తుంగతుర్తి నియోజకవర్గంలో రూ.1949 లక్షలు, నకిరేకల్ నియోజకవర్గంలో 2156లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందులో 60 శాతం పనులు పూర్తి అయినా మరో 40 శాతం పనులు వివిధ దశలో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా గుండాల మండలంలోని జామచెట్లబావి క్రాస్ రోడ్డు నుంచి తుర్కలాషాపురం వెళ్ళే రోడ్డు, జామచెట్లబావి క్రాస్ రోడ్డు నుంచి అంబాల గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డు, తుర్కలాషాపురం నుంచి వయా వస్తకొండూర్ మీదుగా, దేవరపల్లికు వెళ్ళే బీటీ రోడ్డు, గుండాల మండల కేంద్రం నుంచి వయా నూనెగూడెం మీదుగా సూర్యాపేట జనగామ రోడ్డు వరకు, మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ రోడ్డు వరకు, రామారం క్రాస్ రోడ్డు నుంచి వయా సీతారాంపురం రోడ్డు మీదుగా కొమ్మాయిపెల్లి వెళ్ళే బీటీరోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్డు నుంచి వయా మరిపెడగ మీదుగా సూర్యాపేట, జనగామ వరకు వెళ్ళే బీటీ రోడ్లన్ని కంకర తేలి గుంతలు ఏర్పడి వరమ చెత్తగా తయారయ్యాయి. బొమ్మలరామారం మండలం తిమ్మాపురం వెళ్ళే రోడ్డు, నాగినేనిపల్లి నుంచి పకీర్ గూడెం వరకు సంస్థానారాయణపురం మండలంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే స్వగ్రామమైన లింగవారిగూడెం వరకు, గుడిమల్కాపురం నుంచి సర్వేల్ వరకు మోటకొండూర్ మండలంలో వర్దూర్ నుంచి మాటూరు, మండలకేంద్రం నుంచి నిలువాల్‌పురం, కాటాపెల్లి రోడ్డు అధ్వానంగా తయారై ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. రామన్నపేట మండలంలోని జనంపల్లి, లక్ష్మణాపురం, దుబ్బాక రోడ్లు సైతం కంకర తేలి అధ్వానంగా మారాయి. భువనగిరి మండలం అనాజీపురం నుంచి రెడ్యానాయక్ తండా జంపల్లి వరకు బండసోమారం నుంచి బీరవెల్లి వరకు అనంతారం నుంచి హనుమపురం వరకు వెళ్ళే రోడ్లు సైతం గుంతలమయంగా మారాయి. తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి నుంచి వీరారెడ్డిపల్లి వరకు, తుర్కపల్లి నుంచి కోనాపురం వరకు ఇబ్రహీంపురం నుంచి దయ్యంబండ తండ వరకు, ములకనాపల్లి నుంచి దున్నగూడెం వరకు ధర్మారం, మానుపురం వెళ్ళే రోడ్లు సైతం కంకర తేలి గుంతలు ఏర్పడి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాజాపేట మండలంలో సింగారం నుంచి రఘునాథపురం వరకు, కల్లూరు, వీరారెడ్డిపల్లి, బొందుగుల, సోమారం, వలనుపాక గ్రామాలకు వెళ్ళే రోడ్లు సైతం కంకర గుంతలు ఏర్పడి ఈ దారి గుండా వెళ్ళే ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని సాహసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇటీవల నూతనంగా ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, నియోజకవర్గంలో గతుకుల రోడ్డుగా మారిన రోడ్లను మార్చేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు పోతూ నిధులు మంజూరు చేసే కసరత్తును ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా కోట్లాది రూపాయలు వెచ్చించి పూర్తి చేసినా నిధులు రాక గుత్తేదారులు కొంతమంది న్యాయపోరాటానికి సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుంటూ కాలం వెళ్లదీస్తున్న ప్రయాణికుల కన్నీళ్ళ కష్టాలను తూడ్చేందుకు నిధులు మంజూరు చేసి గతులలో ఉన్న గండాలను తీర్చేందుకు ఏ మేరకు పరిష్కార మార్గం చూపుతారో వేచిచూడాల్సిందే.






# నేడు డిసిసిబి చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

-శిబిరంలోనే కాంగ్రెస్ మద్దతు డైరెక్టర్లు

-అవిశ్వాసం వీగిపోతుందనే ధీమాలో గొంగిడి

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 27: నల్లగొండ డీసీసీబీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం ఓటింగ్‌కు సన్నద్ధమయ్యారు. ఈనెల 28న తేదీన ఓటింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుత చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై కాంగ్రెస్‌కు చెందిన డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో 14 మంది డైరెక్టర్లు తెలంగాణ సహకార చట్టం–1964, సెక్షన్ 34/ఏ ప్రకారం ఈ అవిశ్వాసపు నోటీసులు ఇచ్చారు. ఈ చట్టం నిబంధనల మేరకు ఈనెల 28వ తేదీన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొనాల్సిందిగా డిసిసిబి డైరెక్టర్లందరికీ ఇప్పటికే నోటీసులు అందజేశారు. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ నేతలు తమకు అనుకూలంగా ఉన్న 14 మంది డైరెక్టర్లను కేరళలోని ప్రత్యేక శిబిరానికి తరలించారు. క్యాంపులో ఉన్న వీరంతా గురువారం రాత్రికి హైదరాబాద్ చేరుకోని, శుక్రవారం నేరుగా సమావేశానికి ప్రత్యేక బస్సులో వస్తారని చెబుతున్నారు. సహకార చట్టం నిబంధనల అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే పాలకవర్గ




సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటేయాలి. ఈ ప్రకారం మొత్తం 19 మంది డైరెక్టర్లకు 14 మంది అవిశ్వాఆనికి అనుకూలంగా ఓటేయాల్సి ఉంటుంది. అవిశ్వాసం నోట్‌పై సంతకం చేసిన డైరెక్టర్లు 14 మంది కాంగ్రెస్ శిబిరంలోనే ఉండడంతో అవిశ్వాసం నెగ్గుతుందనే ధీమా కాంగ్రెస్ నేతల్లో వ్యక్తమవుతుంది. వీరంతా అవిశ్వాసానికి అనుకూలంగా ఓటేస్తే గొంగిడి మహేందర్ రెడ్డి చైర్మన్ పదవీచ్యుతులవుతారు. తదుపరి చైర్మన్ ఎన్నికకోసం మళ్లీ 15 రోజుల్లోపు గడువుతో నోటీసులిచ్చి, చైర్మన్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన కుంభం ఇప్పటికే తమకు మద్దతుగా ఉన్న డైరెక్టర్లందరితో కలిసి కేరళలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నారు.

-అవిశ్వాసం వీగిపోతుందనే ధీమాలో గొంగిడి

డీసీసీబీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం వీగిపోతుందనే ధీమా బీఆర్ఎస్‌లో వ్యక్తమవుతోంది. పార్టీ మారనందుకే తమపై కాంగ్రెస్ సీనియర్లు అవిశ్వాసానికి అండగా ఉంటున్నారని, కానీ తమ హయాంలో డీసీసీబిని ముందంజలో ఉంచిన విషయం డైరెక్టర్లందరికీ తెలుసని, వారు తనకు అండగా ఉంటారని, అవిశ్వాసం వీగిపోతుందనే ధీమాలో చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నారు. అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసినప్పటికీ అందులో తమ పార్టీకి చెందినవారు ఆరుగురు డైరెక్టర్లున్నారని, వారంతా అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఓటేస్తారని భావిస్తున్నారు. మరోవైపు వైస్ చైర్మన్ సైతం విదేశాల్లో ఉన్నందున ఓటింగ్‌కు హాజరుకాలేరని, కాంగ్రెస్ ప్రోద్బలంతో ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగిపోతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డితోపాటు, డైరెక్టర్లు రంగాచారి, అప్పిరెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉండగా, విదేశాల్లో ఉన్న వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఓటింగ్‌లో పాల్గొనే అంశంపై స్పష్టత రావడం లేదు. ఆయన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారని, తమకు టచ్‌లోనే ఉన్నారని, అవిశ్వాస ఓటింగ్ సమయానికి వస్తారని, తమకు అనుకూలంగా ఓటేస్తారని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. చేస్తుంటే, ఆయన సమావేశానికి రావడం లేదని, అవిశ్వాసం వీగిపోతుందని బీఆర్ఎస్ నేతలు ప్రకటిస్తుండడంతో ఉత్కంఠ కొనసాగుతోంది.

## దేశ వ్యాప్తంగా జూలై 1వ తేదీ నుండి అమలు కానున్న నూతన చట్టాలు

-పోలీస్ అధికారులకు, సిబ్బందికి ముగిసిన శిక్షణా తరగతులు

-ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టా గురించి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 27:




నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో నందు దశల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొని ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టా గురించి పూరిస్థాయిలో



అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జూలై 1వ తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులు, సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జూలై 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పి శివ రాం రెడ్డి, డిసి ఆర్బీ డిఎస్పీ సైదా, సిఐలు రాఘవరావు, కరుణాకర్, మహాలక్ష్మయ్య, సైదులు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద నిరసనపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివరణ

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త: నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసేందుకు జిల్లా అధికారులకు అధికారం లేదని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి మాత్రమే తనిఖీ చేయాలని, జిల్లా ఆస్పత్రిని జిల్లా అధికారులు తనిఖీ చేసే విధంగా జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఆసుపత్రిలో ఇతర డిపార్ట్మెంట్ల అధికారుల జోక్యం తమపై వద్దని గురువారం జిల్లా ఆస్పత్రి వద్ద డాక్టర్లు, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది, నర్సులు నిరసన వ్యక్తం చేసిన విషయంపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తక్షణమే స్పందించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్రను ఈ విషయంపై తక్షణమే ఆసుపత్రిని సందర్శించి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు, విభాగ అధిపతులతో మాట్లాడుతూ.. ప్రధాన ఆస్పత్రిలో శానిటేషన్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సేవలపై మాత్రమే జిల్లా అధికారులు పరిశీలన చేసి సమాచారం ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేసిందని, అంతేకానీ డాక్టర్లు, ప్రొఫెసర్లు పనితీరు వారి వృత్తిపై కాదని, అలాగే వారిపై ఎలాంటి నియంత్రణ అధికారాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఓపీ, స్పెషాలిటీ వార్డులకు సంబంధించి డాక్టర్ల హాజరు రిజిస్టర్ల పరిశీలన మాత్రమే చేయమని ఉత్తర్వులలో పేర్కొన్నట్లు తెలిపారు. డాక్టర్లకు సంబంధించి వారి వృత్తికి సంబంధించి వారిపై ఎలాంటి ప్రశ్నలు అడగడం, ఇతర నియంత్రణకు ఎవరికి అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఈ విషయాలన్నీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆసుపత్రి డాక్టర్లు, పర్యవేక్షకులు, డిసిహెచ్ఎస్ అందరి సమక్షంలో తెలియజేసినట్లు తెలిపారు. గురువారం ఈ విషయంపై డాక్టర్లు కానీ, ప్రొఫెసర్లు కానీ, అదేవిధంగా విభాగాల అధిపతులు సైతం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్ తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మునగాల ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాధవరంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన నాగేంద్ర కుమార్(20) గురువారం ఉదయం 9 గంటల సమయంలో సూర్యాపేట నుండి తిమ్మారెడ్డి గూడెంకు బైక్‌పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో మాధవరం గ్రామ శివారులో గంగమ్మ గుడి దగ్గరకు వెనుక నుంచి ఎర్టిగా కారు వేగంగా ఢీకొట్టగా నాగేంద్రకుమార్ బైక్ నుంచి రోడ్డుపై పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ కండిషన్ సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోవడం జరిగింది. తల్లి తుమ్మల సోమలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి: నందిగామ సైదులు

మునగాల ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూన్ 31వ, జూలై 1వ తేదీల్లో జరుగుతున్న కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని మునగాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, పరశురాములు, చిరంజీవి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి అంత్యక్రియలు

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఇంట్లో ఉన్న చెట్టుపై గురువారం కోతుల మంద ఎగురుతూ ఉన్నాయి. ఈ క్రమంలో ఓ వానరం చెట్టు కొమ్మపై ఎగురుతున్న క్రమంలో అది విరిగిపడి కిందపడింది. దీంతో చనిపోయింది. ఇది తెలిసిన స్థానికులు కొందరు ఆటువంటి ఒనరాన్ని రిక్షాపై ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు చేయడం జరిగింది. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు, సిరపంగు కోటయ్య, ఎల్.వెంకన్న, లాజర్ పాల్గొన్నారు.

## రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారు

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త: ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని నల్లగొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, ఐఎంఏ నీలగిరి బ్రాంచి డివిజన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావులు అన్నారు. గురువారం ఐఎంఏ నీలగిరి, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, అవర్ల బర్లో బ్యాంక్, లయన్స్ స్టార్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని విఠల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 9వ వార్షికోత్సవం సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా విటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి.విఠల్ బాబు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. డాక్టర్ పి.శ్రీవాణి విఠల్, డాక్టర్ మూర్తి, డాక్టర్ పద్మ, డాక్టర్ సంధ్య, డాక్టర్ సుధాకర్, ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పరమాత్మ, శ్రీనివాస్ విఠల్ హాస్పిటల్ డైరెక్టర్ ఈసం శ్రీకాంత్, చంద్రశేఖర్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# అనుమతులు లేని న్యూ విజన్ స్కూల్‌ని మూసివేయాలి

కోదాడ ప్రభాతవార్త:

సరియైన అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ పాఠశాలను మూసివేయాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కేశబోయిన మురళీకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని న్యూ విజన్ పాఠశాల ఆవరణలో పలు విద్యార్థి సంఘాల ఆధ్వరనంయలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూ విజన్ పాఠశాలకు సీబీఎస్ఈ సిలబస్ అనుమతి లేనప్పటికీ ఆ పేరుతో లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాలలో పుస్తకాలు యూనిఫామ్స్ విక్రయించకూడదని నిబంధన ఉన్నప్పటికీ పాఠశాలలోనే అవి విక్రయిస్తున్నారంటూ స్థానిక ఎంఈఓ సలీం షరీఫ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ పాఠశాలలను సందర్శించి పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయిస్తున్న విషయాన్ని గమనించి ఆయా



రూములను సీజ్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసే పాఠశాలలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మేకల వీరబాబు, కాసాని వెంకటేష్, మేకల వీరేష్, పందిటి నవీన్ కుమార్, గుండా రామిరెడ్డి, నమృత్‌లు పాల్గొన్నారు.

## కంపచెట్ల తొలగింపుకు డిమాండ్

నడిగూడెం,జూన్27, ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులకు ఇరువైపులా గుబురుగా కంపెచెట్లుపెరగడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అడపా దడపా కురుస్తున్న వర్షాలకు రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా పెరిగాయి. సింగిల్ రహదారులకు తోడు కంపచెట్లు గుబురుగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. మూల తిరుగుళ్ళ వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ఆర్ అండ్ బీ అధికారులు కంపచెట్లను తొలగించే విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాకిరాల, రామాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులు ఇరుకుగా ఉండడం, ఇరువైపులా కంపచెట్లు పెరగడం ప్రయాణానికి అసౌకర్యం కలిగిస్తుంది. అధికారులు స్పందించి గుబురుగా పెరిగిన కంపచెట్లను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## అనుమానాస్థితిలో వ్యక్తి మృతి

అనంతగిరి ప్రభాతవార్త:

గురువారం ఉదయం మండల పరిధిలోని తెల్లబండ తండా గ్రామానికి చెందిన బానోతు సోమ్లా(50) అను వ్యక్తి ప్రమాదవశాత్తు వసంతపురం గ్రామంలో గల ఆములూరి రామయ్య మామిడి తోటకు ఉన్నటువంటి ఫెన్సింగ్ వైర్‌కు తగలి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సోమ్లా పెద్ద కుమారుడైన రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనంతగిరి ఎస్ఐ తెలిపారు.

## బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

చింతపల్లి,27జూన్,ప్రభాతవార్త:



బాలు నాయక్‌కు మంత్రి పదవి రావాలని మాల్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు వూరె లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వెనుకబడిన దేవరకొండ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలంటే బాలు నాయక్ మంత్రి అయితేనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.అదేవిదంగా దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ,కాంగ్రెస్ పార్టీకోసం నిరంతరం శ్రమిస్తున్న బాలు నాయక్‌కి మంత్రి పదవి ఒక గౌరవం అన్నారు. మంత్రివర్గం విస్తరణలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పేరు ఉంటుందనడంలో అతిశయోక్తి లేదని ధీమా వ్యక్తం చేశారు.

## అసదుద్దీన్ ఓవైసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

చింతపల్లి,27జూన్,ప్రభాతవార్త:




అసదుద్దీన్ ఓవైసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి అనర్హుడిగా ప్రకటించి కఠినంగా శిక్షించాలని బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో గురువారం విలేకరుల ఆయన మాట ్లాడుతూ భారత పార్లవ ెంట్‌లో జై పాలస్తీనా అని అన్న అసరొద్దీన్ ఓవైసిని సర్వోన్నత న్యాయ స్థానం సుమోటోగా ఆర్టికల్ 102 ప్రకారం విదేశాన్ని కీర్తించినందుకు అతడి సభ్యత్వం రద్దు చేయాలని అన్నారు.భారత రాజ్యాంగంలోని 102 డి పార్లమెంట్ సభ్యుల అనర్హత వేటు గురించి,సభ్యుల విధివిధానాలను తెలియజేస్తుందన్నారు. ఆర్టికల్ 102లోని క్లాజ్ డి చట్టసభల్లో సభ్యులు ఎవరైనా భారత పౌరులు కాకున్నా ,స్వచ్ఛందగా వారే విదేశీ పౌరసత్వాన్ని పొందినా,వేరే దేశానికి విధేయతను ప్రకటించినా దానికి కట్టుబడి ఉన్నా జైపాలస్తీనా లాంటి నినాదాలు చట్టసభల్లో చేసినా ఆ సభ్యుడిపైన పార్లమెంట్ వేటు వేయవచ్చని,వారి ఎన్నిక రద్దు అవుతుందన్నారు.ఈ అధికారం పార్లమెంట్‌కు ఉన్నందున అసదుద్దీన్ ఓవైసి ఎన్నికను రద్దు చేసి కఠినంగా శిక్షించాలని, అదేవిదంగా రెండవ స్థానంలో ఉన్న మాధవిలతను ఎంపిగా ప్రకటించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## మల్లయ్య మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన మల్లయ్య అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య గురువారం ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట మాజి సర్పంచ్ మల్లేష్ యాదవ్, వేముల సత్తయ్య గౌడ్, శివరాజు, వల్కి శంకర్,తిరుగుడు యాదయ్య, తిరుగుడు నగేష్, జాల సైదులు, తెలుసూరి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## పెన్సింగ్‌కు నోచుకోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు

నడిగూడెం,జూన్27, ప్రభాతవార్త :

మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లకు పెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా తయారయ్యాయి. అధికారులకు ప్రజలు, ప్రజాప్రతినిధులు విన్నవిస్తున్నప్పటికి ఫలితం లేకుండా పోతుంది. ట్రాన్స్ ఫార్మర్‌ల చుట్టూ పెన్సింగ్ లేకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పశువులు, ట్రాన్స్ ఫార్మర్‌లకు తాకినప్పుడు విద్యుత్ ఘాతానికి మృత్యువాత పడుతున్నాయి. యేండ్ల తరబడి ట్రాన్స్ ఫార్మర్‌లు ఓపెన్‌గానే ఉంటున్నాయి. రహదారుల పక్కన దిమ్మలు కట్టి వాటిపై ట్రాన్స్ ఫార్మర్‌లను ఏర్పాటు చేసి కనెక్షన్‌లు ఇస్తున్నారు. ఈ క్రమంలో పశువులు మేతమేస్తూ ట్రాన్స్ ఫార్మర్‌లకు తగిలినప్పుడు విద్యుత్ ఘాతానికి గురవుతున్నాయి. మండలంలోని సిరిపురం, వల్లాపురం, రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, చాకిరాల, నడిగూడెం, తదితర గ్రామాలలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లు రహదారుల పక్కన ప్రమాదంగా ఉన్నాయి. అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ ఫార్మర్‌లకు పెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

నడిగూడెం,జూన్27, ప్రభాతవార్త :

వనమహోత్స వ కార్యక్రమ నిర్వహణలో భాగంగా మండలంలో నర్స రీలో పెంచిన మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రతి గ్రామంలో నర్స రీలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కలను పెంచారు. జనాభా ప్రతిపాదికన అన్ని గ్రామాల్లో 20 వేల మొక్కలు మరికొన్ని గ్రామాల్లో 40వేల మొక్కలు నర్స రీల్లో పెంచారు. 20 నుంచి 30 రకాల మొక్కలు నర్స రీల్లో అందుబాటులో ఉంచారు. ఏఏ గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటాలో అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలను నాటనున్నారు. 9వ విడత వన మహోత్స వంలో భాగంగా ఈ మొక్కలు నాటుతారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించగానే మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

## ఘనజీవామృతం వాడాలి

నడిగూడెం,జూన్27, ప్రభాతవార్త :



రసాయన ఎరువులు బదులుగా ఘనజీవామృతం నేలల్లో వాడితే భూసారం పెరుగుతుందని నారాయణపురం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయదారుడు నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం సిరిపురం రైతు వేదికలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయం శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయంలో రసాయనాల వినియోగం పెరిగిందని దీంతో నేలసారం దెబ్బతింటుందని అన్నారు. భవిష్యత్తులో పంట దిగుబడులు కూడా తగ్గుతాయని అన్నారు. రైతులంతా అర ఎకరంలో కుటుంబ ఆరోగ్యం నిమిత్తం సేంద్రియ వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కో.ఆర్డినేటర్ గోపి, రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకు పౌరులు ముందుకు రావాలి

## ఎస్ఐ రంగారెడ్డి



మర్రిగూడ,27జూన్,ప్రభాతవార్త: స్వచ్ఛంద సేవకు పౌరులు ముందుకు రావాలని మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి అన్నారు. బేతేల్ న్యూలైఫ్ చర్చి వట్టిపల్లి వారి సహకారంతో గురువారం కుదాబక్షిపల్లి గ్రామంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ ఎస్ఐ రంగారెడ్డి చేతులమీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువకులు స్వచ్ఛంధంగా సేవలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. గత 3 సంవత్సరాలుగా బేతేల్ న్యూలైఫ్ చర్చ్ వట్టిపల్లి పాస్టర్ కృపాదనం సుమారు 50మంది విద్యార్థులకు ట్యూషన్ నిర్వహిస్తూ స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసం, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలనే సంకల్పంతో పంపిణీ చేయడం జరుగుతు ందని, విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారన్నారు. సమాజంలో అనేకమంది ధనవంతులు ఉన్నప్పటికీ సేవ చేయాలనే తపన అందరిలో ఉండదని, తను పేదరికంలో ఉండి కూడా విద్యార్థులకు సేవ చేయాలని తప్ప ఉన్నందుకు కృపాదనంను అభినందిస్తున్నానని తెలిపారు. వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు ఎన్నో నిర్వహించాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎస్ఐ రంగారెడ్డిని విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రఘుమయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడం ముత్యాలు గౌడ్, ఎమ్మార్పిఎస్ జిల్లా ఇన్చార్జ్ తిరుమలేష్, ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షులు మైలారం రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## అక్రమ ఇసుక డంపింగ్‌పై కేసు నమోదు

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



కొందరు దళారులు అధికారుల కన్నుగప్పి అక్రమంగా ఇసుకను తరలించి నిల్వ చేసారన్న పక్కా సమాచారంతో నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి, స్థానిక తహశిల్దార్ తో కలిసి అక్రమ డంపులను గుర్తించి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో కొందరు వ్యక్తులు అక్రమంగా అసుక డంపులను నిల్వ చేశారని, ఇట్టి ఇసుక డంపులలో 250 ట్రాక్టర్ల వరకు ఇసుక ఉంటుందని , అక్రమ డంపులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నాభిశిల ప్రథమ వార్షికోత్సవం

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త



మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో నాభిశిల, ముత్యాలమ్మ , కోటమైసమ్మ, మారమ్మ, పోతురాజు, కనగంటి మైసమ్మ ప్రథమ వార్షికోత్సవాలు భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు గ్రామ పౌరోహితులు గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు, అర్చకులు అక్కెనపల్లి భీష్మాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజల అనంతరం శ్రీ భకాంంజనేయ స్వామి దేవాలయలలో సింధూర పంచామృతాభిషేకములు, ఆకు పూజలు, నిర్వహంఇచారు. యాజ్ఞీకులు సంతోష్ శర్మ, గుండెపూడి కార్తిక్ , మణికంఠాచార్యులు, గట్టోజు విక్రమ్ శర్మ హోమాన్ని నిర్వహి ంచారు. అభిషేకములు, అలంకరణ అనంతరం పూర్ణాహుతి, వేదాశర్వచనం, తీర్థప్రసాద వినియోగం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ గోసుల భద్రాచలం దంపతులు, మాజి ఉపసర్పంచ్ యాట సైదులు, గాలి నర్సింహ్మా, దేశగాని కృష్ణయ్య, ఆలయ చైర్మన్ నర్రా నర్సిరెడ్డి, గుత్త కృష్ణరెడ్డి, మచ్చ ముత్యాలు, కృష్ణ, కామసాని శ్రీనివాస్ రెడ్డి, బెచ్చిరెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

నార్కట్‌పల్లి, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని చిన్నతుమ్మలగూడెం, మాండ్ర గ్రామ శివారులలో కొలువై ఉన్నటువంటి అనంత స్వర్ణగిరి శ్రీశ్రీ పట్టాభిరామ చంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఈ నెల 2వరకు అంగరంగ వైభవంగా కొనసాగనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు ఉంద్రలింగారెడ్డి దంపతులు తెలిపారు. పురోహితుల కారంపూడి నర్సింహ్మాచార్యులు, వంశీకృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి అమ్మవార్ల దివ్యకళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రతి రోజు ఉత్సవాలలో జరుగు కార్యక్రమాలలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## జూలై 10న కార్మికుల కోర్కెల దినం జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల జూన్ 27 ప్రభాతవార్త



అఖిల భారత సిఐటియు పిలుపు మేరకు జూలై 10న కార్మికుల కోరె ్కల దినోత్సవంగా పాటించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచా ్చరు. గురువారం స్థానిక అరిబండి భవన్‌లో సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంతప్రకాష్ అధ్యక్షతన జరిగిన హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయిసిఐటియు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జూలై 10న జిల్లావా ్యప్తంగా అన్ని జిల్లా, మండల, పట ్టణ పారిశ్రామిక కేంద్రాలల్లో కార్మికులు ధర్నాలు నిర్వహించాలన్నారు. ఈ ధర్నాలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత ్వం 4 లేబర్ కోడ్‌లు, బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్న వేళ కారి ్మక హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, ఎలక సోమయ్యగౌడ్, జిల్లా నాయకులు షేక్ యాకూబ్, వరలక్ష్మి, సైదులు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రిపదవి రావాలని

### అరుణాచలంలో పూజలు

చండూరు,27జూన్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎంపిగా పార్లమెంటులో కొట్లాడిన వ్యక్తి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలలని మండల పరిధిలోని శిర్థపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లింగోజు కిరణ్‌కుమార్ తమిళనాడులోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న సందర్భంలో ఎన్నికలలో పోటీచేసి పార్టీని బతికించారని అలాంటి వ్యక్తికి త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని ఆయన పార్టీ అధిష్టానాన్ని కోరారు.

## ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

చండూరు రూరల్,27జూన్,ప్రభాతవార్త:



ఎరువుల డీలర్లు అందరూనూ ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని మునుగోడు ఏడిఏ డి. ఎల్లయ్య అన్నారు. చండూరు మండలంలోని ఎరువుల డీలర్లకు గురువారం ఏడిఎ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరు క్రమం తప్పకుండా తమ స్టాక్ రిజిస్టర్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. దుకాణదారులు ఖచ్చితంగా ఈ పాస్ మిషన్‌ద్వారానే ఎరువులు అమ్మాలని చెప్పారు. లేనియెడల వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అందరు ఎరువుల డీలర్లు ఎరువుల చట్టానికి లోబడి క్రయ విక్రయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల వ్యవసాయ అధికారి ఎం. రేవతి, మునుగోడు టెక్నికల్ ఏవో పి. మల్లేష్, ఏఈవోలు కె. నిఖిల్‌కుమార్, బి. నాగార్జున, చండూరు మండలలోని అందరు విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించడం పట్ల హర్షం

నేరేడుచర్ల జూన్ 27 ప్రభాతవార్త



తెలుగు, హిందీ సబ్జక్టులు బోధిస్తున్న భాషా పండితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించడం పట్ల రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లాఅధ్యక్షులు తాటికొండ రామ్మూర్తి హర్షం వ్యక్తం చేశారు. గురువారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషా పండితులకు లభించిన పదోన్నతుల ఆర్డర్ కాపీని ప్రధానోపాధ్యాయులు బట్టు మధుతో కలిసి ప్రదర్శించిన సందర్భంగా మాట్లాడారు. దశాబ్దాల నుండి బాషా పండితులకు లభించాల్సిన పదోన్నతులకు మోక్షం లభించిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లో భాగంగా తెలుగు, హిందీ పండితులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదోన ్నతులు కలి ్పంచారని కృతజ్ఞ తలు వ్యక్తం చేశారు. తెలుగు, హిందీ సబ్జక్టులు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా మారడం వల్ల విద్యార్థులకు విద్యాబోధనలో నైపుణ్యం పెరగడమే కాకుండా భాషాపండితులకు ఆత్మగౌరవం పెరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల ముమ్మర దాడులు





**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 27 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై రామన్నపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మర దాడులు నిర్వహించారు. అంబోతు శీలం, కాంట్రోతు బుజ్జిలు తయారు చేసిన 10 లీటర్ల నాటు సారాయిని స్వాదీనం చేసుకున్నారు. 200 లీటర్ల బెల్లం పాకనంను ధ ్వంసం చేశారు. తయారీకి ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములను, పాత్రలను ధ్వంసం చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రామన్నపేట సిఐ బాలాజీ నాయక్, టిడిఎఫ్ సిఐ రాధాకిషన్, నారాయణపురం ఎస్ఐ జగన్‌లు తెలిపారు. అనంతరం తండాల్లో నాటు సారాయిపై గిరిజనులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని భువనగిరి, రాయగిరి రైల్వే స్టేషన్‌ల మధ్యలో కేఎం నెం 243/25-27ల వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.

రైల్వే పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం బసవపురం గ్రామానికి చెందిన ఉడత పాండు (44) మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడని, కుటుంబ సభ్యులు మందలించడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## ఆర్‌యుబి పనులను పరిశీలించిన - నగర మేయర్

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**

నగరంలో నగర పాలక సంస్థ సాధారాణ నిధుల నుండి 70లక్షల వ్యయంతో పనులను శ్రీమతి పునుకొల్లు నీరజ గురువారం పరిశీలించడం జరిగింది. 49వ డివిజన్ నుండి 46వ డివిజన్‌కు రహదారి కలుపుతూ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం 49వ డివిజన్ మామిళ్లగూడెం నుండి రోడ్డు బైపాస్ ఆంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్డు మంజూరు చేయాలని, 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వరరావు మేయర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, డిఇ శ్రీనివాస్, ఎఇ నవ్యజ్యోతి, ఉపేందర్ నాయక్, ఫరీద్, సింగం, శ్రీనివాసరావు, బాణాల లక్ష్మణ్, సతీష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్‌కు మూడవ ప్రీ స్కూల్ శిక్షణ కార్యక్రమం



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 27:**

అనుముల ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్స్‌కు రెండవ రోజు ప్రీ స్కూల్ శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీవో గంధం పద్మావతి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ రామకృష్ణ పాల్గొని టీచర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఫీల్డ్ లెవల్‌లో అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే ప్రతి గర్భిణీ నార్మల్ డెలివరీకి ఎలా సిద్ధం చేయాలని వారికి ఏమేమమి సలహాలు ఇవ్వాలి నార్మల్ డెలివరీ వల్ల 15 సంవత్సరాల అదనపు జీవిత కాలాన్ని పొడిగించవచ్చని, పిల్లల్ల పోషకాహార లోపాన్ని తగ్గించడానికి సమతుల అహారాలు తీసుకోవడం వల్ల నివారించగలుగుతారనీ తల్లుని బాగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం మిర్యాలగూడ సీడీపీవో మమత, సూపర్‌వైజర్ నజిమా మాస్టర్ ట్రైన్లర్లుగా అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ గణిత భావన, మంచి అలవాట్లు, కథలు, పాటలు, అటలు, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ రమాదేవి, సరిత, సైదాబేగం, నాగమణి, వెంకాయమ్మ, యాదమ్మ, విజయలక్ష్మి, గౌసియాబేగం, రాజరాజేశ్వరీ, కవిత, బీసీ పవన్‌కుమార్ , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: తహసీల్దార్, సీఐ

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 27:**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, జరిమానాలు కాకుండా ట్రాక్టర్‌లను సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని అనుముల మండల తహసీల్దార్ జయశ్రీ, హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్ అన్నారు. గురువారం హాలియాలోని లక్ష్మినర్సింహా గార్డెన్‌లో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్యాండ్ ట్యాక్స్ పాలసీ ప్రకారం మైనింగ్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ట్రాక్టర్లు కేటాయించిన రీచ్‌ల నుంచి మాత్రమే ఇసుక రవాణా చేయాలని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే రీచ్‌లో ట్రాక్టర్ ఉండాలని, అటు తర్వాత సాయంత్రం 6 గంటల లోపు ట్రాక్టర్ గమ్యస్థానానికి చేరాలన్నారు. అసమయం తర్వాత ఇసుకతో ట్రాక్టర్ ఉన్నట్లైయితే స్యాండ్ ట్యాక్స్ అయినా సరే సీజ్ చేయనున్నట్లు తెలిపారు. చెరువులలో కూడా అక్రమంగా మట్టి తొలవద్దని, నిబంధనల ప్రకారమే చెరువు మట్టిని రైతులు తమ పొలాలకు అధికారుల అనుమతితో తరలించవచ్చన్నారు. గతంలో లాగా ట్రాక్టర్‌లకు జరిమాన విధించకుండా కోర్టుకు మాత్రమే అప్పగించనున్నట్లు తెలిపారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఇరిగేషన్ ఏఈ జగపతిబాబు మున్సిపాలిటీ మేనేజర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.





## అధికారులతో మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**

మున్సిపల్ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్‌తో కలిసి శానిటేషన్ ఎస్ఐలతో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్‌తో శానిటేషన్ గురించి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రతిరోజు ఏఏ కార్యక్రమాలు చేపడుతున్నారనేది ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని డివిజన్‌లు ఉన్నాయి. ఎంతమంది ఎస్ఐలు ఉన్నారు వారి కింద ఎంత మంది జవాన్లు ఉన్నారనేది అడిగి తెలుసుకున్నారు. ప్రతి జవాన్ ప్రతి ఎస్సై కోఆర్డినేట్ చేసుకుంటూ పనిచేయాలని వారు సూచించారు.డివిజన్‌లో ఏ పనులు చేస్తుంటారు రోడ్డు శుభ్రపర్చడానికి ఎంతమంది వర్కర్స్ ఉన్నారు. కాలువలు తీయటానికి ఎంత మంది పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏ డివిజన్‌లో ఎన్ని ట్రాక్టర్లు ఉన్నాయి. ఎన్ని



ఆటోలు ఉన్నాయి, ట్రాక్టర్ల మెయింటెనెన్స్ మెయిన్ గురించి అడిగారు. రోడ్డు పూడ్చే స్లీపింగ్ మిషన్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఫాగింగ్ చేస్తున్నారా లేదా ఏ టైంలో చేస్తారు బయో మైనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి టౌన్ ప్లానింగ్‌లో మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ఎవరెవరు ఏ పని పనిచేస్తున్నారు, ఏమి చేస్తారనేది రివ్యూ తీసుకోవడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన పలు సంఘాల నాయకులు

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**

నగరంలో మున్సిపాలిటి కార్యాలయంలో నూతనంగా కమీషనర్ బాధ్యతలు చేపట్టిన అభిషేక్ అగస్త్యను ఎస్సీ,ఎస్టీ, బీసీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా సంఘం నాయకులు మాల మహానాడు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కమీషనర్ చాంబర్‌లో కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 17, 27వ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేసీఆర్ ప్రభుత్వంలో డివిజన్‌లో ఉన్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారని అవి కొన్నింటిని ఇవ్వగా ఎలక్షన్ కోడ్ రావడంతో మరికొన్ని ఆగిపోయాయని ఆగిపోయి వాటిని సంబంధించిన అధికారులతో ప్రస్తుత ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించవలసిందిగా కోరారు.



ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా సంఘం, జైభీమ్ నారమళ్ళ, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి 27వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ కర్లపూడి వెంకన్న, పొట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**పెద్దఅడిశర్లపల్లి, జూన్ 27, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకంలో భాగంగా 2లక్షల ప్రమాధబీమా చెక్కును బాధిత కుటుంబాన్నికి గురువారం నాడు బ్యాంక్ మేనేజర్ ఎన్.రమేష్‌రెడ్డి అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఏపల్లి గ్రామాన్నికి చెందిన ఒట్టె రామయ్య అనే వ్యక్తి బ్యాంక్‌లో ఖాతా కలిగి 436 రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకం క్రింద ఇన్సూరెన్స్ తీసుకోవడం జరిగింది,ఆరోగ్య సమస్యల కారణంగా గత 4నెలల క్రింద మరణించడంతో అతని ్న భార్య నామిని అయిన ఒట్టె మల్లమ్మకు 2లక్షల ప్రమాధబీమా చెక్కను అందజేసినట్లు ఆయన తెలిపారు.ప్రతి ఖాతాదారులు బ్యాంక్‌లో ఉన్నటు ్ట వంటి ఇన్సూరెన్లు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,సురక్ష బీమా యోజన,అటల్ పించన్ యోజన వంటి హెల్త్ పాలసీలు అందుబాటులో ఉన్నాయని వివరించారు,ఈ కార్యక్రమంలోఎప్ఓ,ఈబిఎస్ కుమార్,క్యాషియర్ ,వైవి చంద్రా, బ్యాంక్ సిబ్బంది చల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆపదని తెలిసి... అండగా నిలిచి



**చిట్యాల రూరల్, జూన్ 27, ప్రభాతవార్త:**
రెండు దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు మిత్రుడి కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకొని అండగా నిలిచారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన ఎడ్డే మహేష్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని ఆయనతో పాటు పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంతో పదో తరగతి చదివిన తోటి మిత్రులందరూ కలిసి సేకరించిన రూ. 50వేల నగదును మహేష్ కుమార్తె మానస పేరిట తపాల శాఖలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన పత్రాన్ని మహేష్ భార్య, కుమార్తెకు మిత్రబృందం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు నాగంపల్లి కిషోర్ కుమార్, నీలకంఠం లింగస్వామి, చేకూరి గణేష్, ఎడ్ల రాములు, గుండెపూరి లింగస్వామి, గుండెపూరికిరణ్, కంబాలపల్లి శ్రీనివాస్, కాసనబాధ నరేష్, గ్రామస్తులు పిశాటి మాధవరెడ్డి, అరూరి స్వామి, రాచమల్ల జానయ్య, సప్పిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్ అమ్ముతున్న హెచ్‌పీ బంకు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ

**నిడమనూరు, జూన్ 27, ప్రభాతవార్త:**
కల్తీ పెట్రోల్ అమ్ముతున్న హెచ్‌పీ బంకు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ అన్నారు. గురువారం నిడమనూరు హెచ్‌పీ పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్‌ను అమ్ముతున్నట్లు గుర్తించిన వినియోగదారులు బంకు ముందు నిరసన వ్యక్తం చేశారు. శోభన్ అనే వ్యక్తి బైక్‌లో పెట్రోల్ కొట్టించుకొని వెళ్లగా కొద్ది దూరంలో బైక్ అగిపోవడంతో అతను బైక్ మెకానిక్ వద్దకు తీసుకెళ్లాడు. అ మెకానిక్ బైక్‌ను పరిశీలించి పెట్రోల్‌లో నీళ్లు కలిశాయని గుర్తించాడు. నీళ్లు కలిసిన పెట్రోల్‌ను తీసుకొని బంకు వద్దకు చేరుకున్న అతను బంకు యాజమాన్యంతో ఘర్షణ పడుతుండగా మరికొంత మంది స్థానికులు అక్కడికి చేరుకొని నీళ్లు కలిసిన పెట్రోల్‌ను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ ఈ బంకులో పెట్రోల్ కొట్టించుకున్న వారందరూ ఇబ్బందులు పడ్డారని అయన అరోపించారు. కల్తీ పెట్రోల్, డీజిల్‌తో వాహనాలు కొద్ది కాలానికి చెడిపోతున్నాయని అన్నారు. పెట్రోల్ బంకు యజమానులు అక్రమ సంపాదనకు పాల్పడి కల్తీలు చేస్తున్నారని దీంతో వాహనాలు చెడిపోయి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పెట్రోల్ బంకులో వినియోగదారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం లేదని, నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు మామూళ్లమత్తులకు అలవాటుపడి పెట్రోల్ బంకులపై పర్యవేక్షణ లేక బంకు యజమానుల అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, దీని వలన వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కల్తీ పెట్రోల్ అమ్ముతున్న బంకును సీజ్ చేసి యజమానిపై చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి ఎస్ఐ గోపాల్‌రావు చేరుకొని పెట్రోల్‌ను పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి అందోళన విరమింపజేశారు. ఈ విషయాన్ని అందోళనకారులు స్థానిక తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వడంతో తహసీల్దార్ కృష్ణయ్య బంకు యజమానిని పిలిపించి తీవ్రంగా హెచ్చరించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చిలుముల రాములు, చిత్రం శ్రీను, బొజ్జ యేసు, వింజమూరు శోభన్, గన్నెపాక విజయ్, కందుల చంటి, బొజ్జ శేఖర్, చిలుముల నాని, దైద శ్రీకాంత్, లక్ష్మినారాయణ, దోరేపల్లి శ్రీను, కుమార్, వెంకన్న, నిరసనమెట్ల కుమార్, దర్శనం కోటి తదితరులు ఉన్నారు.





## పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘువీర్‌రెడ్డి




**హాలియా, ప్రభాతవార్త, జూన్ 27:**
కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో డిల్లీలో నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి, జంతర్ మంతర్ దగ్గర నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రం లక్షల మంది విద్యార్తుల జీవితాలతో చలగాటం అడతుందని , దీని బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వ అర్బాటాల మీద ఉన్న దృష్టి 25 లక్షల పైచిలుకు విద్యార్థుల జీవితాల మీద లేదని, ఇంత మంది జీవితాలతో చెలగాటం అడడం సరికాదని ఇప్పటికైనా విద్యార్థుల పట్ల యువకుల పట్ల అప్రమత్తంగా ఉండి నిర్వహించే పరీక్షను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లాయువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్, సాగర్, దేవరకొండ నియోజకవర్గాల అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, కిన్నెర హరికృష్ణ, మందుల సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్

**అశ్వాపురం, జూన్28, ప్రభాతవార్త.**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలపరిధిలోని బీజీ కొత్తూరు వద్ద వున్న సీతారామప్రాజెక్టు ఫేస్-1పంప్‌హౌజ్ ట్రయల్ రన్ సక్సెస్ అయింది.ఈ నెల 13న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర సాగునీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి పంప్‌హౌజ్‌ను సందర్శించిన విషయం పాఠకులకు విదితమే.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌హౌజ్-1నిర్మాణపనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లైను ప్రారంభించారు.ఈ ఏడాది లక్షన్నర ఎకరాలకు గోదావరి జలాలను అందించే ందుకు గురువారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు.నీటిపారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి స్విచ్చాన్ చేయగానే గోదావరి జలాలు పంప్‌హౌజ్ వద్ద ఎగిసిపడ్డాయి. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అప్పగించిన రైతులకు అహర్నిశలు శ్రమించి విజయ వంతంగా ట్రయల్ రన్ పూర్తిచేసిన ఇరిగేషన్ అధికారులకు పాదాభివందనాలు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాలో 9లక్షల ఎకరాలకు గోదావరి జలాలను అందించే లక్ష్యంతో పనులు వేగవంతగా జరుగుతున్నాయని తెలిపారు. ఏన్కూరు లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేస్తామని అన్నారు.పంప్‌హౌజ్‌కు రెండు కిలోమీటర్ల దూరంలోవున్న కేవలం వర్షాధారంపై ఆధారపడిన తుమ్మలచెరువులో గోదావరి జలాలను ఎత్తిపోయాలని స్థానిక రైతులు మంత్రి తుమ్మలను అభ్యర్ధించగా స్పందించిన మంత్రి గోదావరి జలాలను తప్పకుండా తుమ్మలచెరువుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత నీటిపారుదల శాఖ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





# భక్తిరసభరితంగా భక్తప్రహ్లాదుని నాటకం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్టలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానం ఆవరణంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం శ్రీవినాయక నాట్యమండలి (సురభి) ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తప్రహ్లాదుని నాటకం భక్తరసభరితంగా సాగింది. వీరు రంగ స్థలం మీద చేసిన ప్రదర్శన సెలయేళ్ళు దూకినట్లు, లేళ్ళు పరిగెత్తినట్లు, పక్షుల కిలకిలారావాలు, అరణ్యములు, యుద్ధ సన్నివేశాలు ప్రత్యక్షంగా కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి చూపరులను మంత్రముగ్ధులను చేశారు. నరసింహాస్వామి, ప్రహ్లాదుడు, హిరణ్యకశిపుడు, నారదుడు మొదలగు పాత్రలచే ఎంతో భక్తిభరితంగా, నయనానందకరంగా ఈ నాటన ప్రదర్శన నిర్వహించారు. సభా ప్రారంభోత్సవంలో భాగంగా ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి



ఏ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి ప్రజ్వలన గావించి ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని ఆధ్యంత వీక్షించారు.













# 30 రోజుల యాదగిరీషుని హుండీ ఆదాయం లెక్కింపు

**రూ. 3,49,47,177 సమకూరిన ఆదాయం**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి హుండీ ఆదాయం గురువారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు పర్యవేక్షణలో ఉద్యోగులు, సిబ్బంది లెక్కించారు. లెక్కింపు అనంతరం ఏ.భాస్కరరావు మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం 30 రోజులకు గాను రూ. 3,49,47,177లు సమకూరిందని, వీటిలో విదేశీ రూపాయలు అయిన అమెరికా 1163 డాలర్‌లు, ఆస్ట్రేలియా 5 డాలర్‌లు, యూఏఈ 210 థిరామ్స్, నేపాల్ 400 రుపీస్, సౌదీ అరేబియన్ 37 రియల్, సింగపూర్ 40 డాలర్‌లు, కువైట్ 2 ధినర్, కతర్ 60 రియల్, ఒమన్ 200 బైస, పోలాంట్ జ్లోటీ 20, మరిషస్ రూపీ 300, శ్రీలంక రూపీ 100, ఒమన్ 1 రియల్‌లు వచ్చినట్లు తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదు

**ఎస్ఐ శోభన్ బాబు**





**మాడ్గులపల్లి ప్రభాతవార్త:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మాడ్గులపల్లి ఎస్ఐ శోభన్ బాబు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాలు, ఇసుక అక్రమ రవాణ, నెంబర్ ప్లేట్లు లేని వాహనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడును వదిలి బంగారు భవిష్యత్ వైపు అడుగులు వేయాలన్నారు. మండలంలో చట్ట వ్యతిరేకమైన డ్రగ్స్, అక్రమ ఇసుక, నెంబర్ ప్లేట్లు లేని వామణాలు నడిపినట్లయితే నిందితులు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని టాక్టర్లకు నెంబర్ ప్లేట్లు వేయించారు.

# లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీ ప్రారంభించిన ప్రభుత్వ విఫ్



**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామ పరిధిలోని జెపిఆర్ లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీని గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యులు ఎమ్మెల్యేను స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. తర్వాత ఇటికల తయారీ విధానాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**రాజాపేట ప్రభాతవార్త:** ఇటీవల మరణించిన గొల్లైన నర్సమ్మ కుటుంబానికి గురువారం 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సున్నం బట్టి రాజు, గొల్లైన నర్సింలు, గొల్లైన బిక్షపతి, వరిమడ్ల కనకయ్య, జూపల్లి రాములు, పాండవుల బిక్షపతి కనకయ్య, గౌట్ ప్రశాంత్, గౌటే కృష్ణ, కోయ బాలరాజు, గొల్లైన ప్రశాంత్, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, దోమల ఆంజనేయులు, దార్ల నరేష్, గౌట్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో లింగ మార్పిడి ఆరోగ్యంపై అవగాహన

**బీబీనగర్, జూన్ 27 ప్రభాతవార్త**


యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని కిమ్స్ ఆస్పత్రిలో గురువారం లింగ మార్పిడి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా ట్రాంజెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. ట్రాన్స్ జెండర్‌లకు హార్మోనల్ తెరపిని అందించడంలో బీబీనగర్ ఎయిమ్స్ ముందుంటుందని, త్వరలో లింగ నిర్ధారణ సర్జరీలను కూడా అందిస్తామన్నారు. నారాయణగూడలోని మిత్ర క్లీనిక్, ట్రాన్స్ హెల్త్ ఎక్స్పర్ట్ రచన, క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు ముకుంద మాల నువ్వులు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్‌లు కమ్యూనిటి హక్కుల సాధించడంపై వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజి ఎండోక్రీనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥నీలవాని ట్రాన్స్ జెండర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకున్న అనుభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ ఓబీజీవై అసోసియేట్ ప్రొఫెసర్ డా॥నైనా, డా॥రోహిత్, డా॥శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలి

**ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన**

**మాడ్గులపల్లి ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని అన్నారు. గురువారం మండలంలోని పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వాచ్మెన్‌తో పాటు విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు తంగెళ్ల నాగమణి, ఐద్వా నాయకురాళ్లు పిండి నాగమణి, పిండి ఇందిరమ్మ, మంగమ్మ, సుజాత పాల్గొన్నారు.



# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం షిరిడి సాయి నాధునికి ప్రత్యేక పూజలు జరిగాయి. మంచాల భద్రయ్య కవిత పుణ్య దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొనగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామా చానెల అనంతరం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం చేశారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

మోత్కూర్ ప్రభాతవార్త:

ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. ధరణి మోడ్యూల్ సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ డి.రాంప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.





## అండర్ టెన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ విజేత



మునగాల ప్రభాతవార్త:

కోదాడలో జరిగిన మేకల అభినవ్ స్మారకర్థం నిర్వహించిన అండర్ టెన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్‌లో మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి లింగయ్య నాగేంద్ర కుమారుడు జిల్లేపల్లి శర్వాన్, జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్‌లో ద్వితీయ బహుమతి విజేతగా నిలిచారు. జిల్లేపల్లి శర్వాన్ కోదాడలోని తేజ టాలెంట్ స్కూల్‌లో 4వ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా స్థాయి చెస్ పోటీలో విజయం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం అభినందనలు వ్యక్తం చేశారు.

## మట్టి ట్రాక్టర్ల వేగానికి కళ్లెం లేదా ..?

ప్రమాదం జరిగితే ప్రాణాలు హరీ

వేగ నియంత్రణ పట్టని అధికారులు

లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు నడుపుతున్న చర్యలు శూన్యం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో గత కొంత కాలంగా మట్టి ట్రాక్టర్ల వేగానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. నిత్య ం హుజూర్‌నగర్ పట్టణంలో మట్టి ట్రాక్టర్లు రోజు వందలాదిగా పట్టణంలో వేగంగా వెళుతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గత కొంతకాలంగా హుజూర్‌నగర్ పట్టణంలోని ఊరచెరువుతోపాటు మండలంలోని బూరుగడ్డ, ఇతర ప్రాంతాల నుంచి మట్టిని ఇష్టం వచ్చినట్లుగా తరలిస్తున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు. ముఖ్యంగా సంబంధిత అధికారులు చెరువుల పూడిక తొలగింపు నెపంతో రియల్ వ్యాపారులకు వందలాది ట్రాక్టర్ల మట్టిని తరలించుకుపోవడానికి అనుమతి ఇవ్వడంతో ప్రతిరోజు ఈ ట్రాక్టర్ల యజమానులు సంపాదన ధ్యేయంతో రేయి పగలు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మట్టి దందా చేస్తున్నా వ్యాపారులు, కాంట్రాక్టర్లు, అధికారులతో సంబంధాలు పెట్టుకొని మట్టిని రియల్ వ్యాపారుల వెంచర్లకు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. అయితే ఎక్కువ ట్రిప్పులు వేసి లాభార్జన పొందాలని ఈ ట్రాక్టర్ల యజమానులు వాటిని పట్టణంలో వేగంగా తీసుకువెళుతూ రహదారులపై వచ్చి పోయే వాహనదారులను, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారు. పట్టణంలోని రాజీవ్‌సెంటర్ నుంచి సాయిబాబా థియేటర్, నాగమయ్యస్వామి వీధుల నుంచి మట్టి ట్రాక్టర్లు వేగంగా వస్తున్నా య‌ని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 4 ప్రైవేట్ పాఠశాలలు, 2 కళాశాలలు, 2 సినిమా థియేటర్లు ఉండటంతో నిత్యం



రద్దీగా ఉండే ఫణిగిరి గట్టుకు వెళ్లే రహదా రిలో పాఠశాల, కళాశాలల విద్యార్థులు, తల్లిదండ్రులతోపాటు సినిమాలు చూసేందుకు వచ్చి పోయే వారికి ఈ మట్టి ట్రాక్టర్లతో ప్రమాదం పొంచి ఉంది. ఇదే ప్రాం తంలో చాలా మంది ఉదయం, సాయంత్రం చిన్నా పెద్ద తేడా లేకుండా చాలా మంది మార్నింగ్, ఈవెనింగ్ వాకింగ్‌లు చేసేవారు సైతం ఈ మట్టి ట్రాక్టర్ల వేగం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. ముఖ్యంగా మట్టి ట్రాక్టర్లు నడిపే చాలా మంది డ్రైవర్లకు లైసెన్స్‌లు లేవనే విమర్శలు వినవస్తు న్నాయి.

ఇంత జరుగుతున్నా పోలీస్, రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల వారి వేగానికి అడ్డుకట్ట వేసే వారే కరువ య్యారు. గతంలో హుజూర్‌నగర్ పరిధిలోని మఠంపల్లి రోడ్డులో ఒక మట్టి ట్రాక్టర్ వేగంగా వెళుతూ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన జరిగినా రవాణ శాఖ అధికారులు, పోలీసులు మట్టి ట్రాక్టర్ల వేగ నియంత్రణ చేయకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. అధికారులు ఇలాంటి చర్యలను అడ్డుకోక పోతే రోడ్డు ప్రమాదాలు జరిగి సామాన్యుల ప్రాణాలు హరీమనడం ఖాయమని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## శ్రీ కృష్ణ మేలకొలుపు భక్త బృందం సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామ శ్రీకృష్ణ మేలుకొలుపు భక్త బృందం తరపున మృతుడు నీల అర్జున్ కుటుంబానికి రూ.5,016లు ఆర్థిక సహాయం చేసారు. నీల అర్జున్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ఆత్మస్థైర్యాన్ని నింపారు.



## ప్లాస్టిక్ నియంత్రణతో పర్యావరణాన్ని కాపాడాలి

మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

ప్లాస్టిక్ నియంత్రణ పాటించి పర్యావరణాన్ని పరిరక్షించాలని హుజూర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వ్యాపార వర్గాల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారించడం జరిగిందని, వ్యాపారులు ఎవరు ప్లాస్టిక్ సంచులు వాడకూడదన్నారు. గుడ్డ, జనుము సంచులు వాడాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ సంచులనువాడే వ్యాపారులపై పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. స్వచ్ఛ, ప్లాస్టిక్ రహిత హుజూర్‌నగర్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అశోక్, రాజశేఖర్, మున్సిపల్ జవాన్లు, వ్యాపార ప్రతినిదులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మంత్రి కోమటిరెడ్డి, ఎంపీ చామలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి కాంగ్రెస్ నాయకులు బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి పార్లమెంట్ ఎంపీగా ఇటీవల భారీ మెజారిటీతో గెలుపొంది ఢిల్లీలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఢిల్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో కలిసి ఢిల్లీలోని తెలంగాణ భవన్ శబరి అతిథి గృహంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజు, హీరేకార్ శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో 29న ఆరోగ్య సదస్సు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర, డాక్టర్ పద్మల ఆధ్వర్యంలో ఈనెల 29న శనివారం స్థానిక రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆరోగ్య సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు సదస్సు కొనసాగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి పలు నిరుపేద కుటుంబాలు కార్పొరేట్ వైద్యం పేరుతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నందున అలాంటి వారు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలనేది ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మెరుగు మధు మాట్లాడుతూ.. ప్రజారోగ్యం లక్ష్యంగా గాంధీ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ప్రకృతి వైద్య, ఆరోగ్య సదస్సుకు విచ్చేసి, ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునే మార్గాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆరోగ్య సదస్సు ప్రారంభ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి.సలావుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త బాల్రాజ్, కే.సుభాష్, డాక్టర్, టి.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ, జూన్ 27 (ప్రభాతవార్త)*

మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు వసూలుచేస్తున్నారని బిసి విద్యార్థి సంఘం, ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగాప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారన్నారు. పాఠశాలలో అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, షూష్, యూనిఫామ్ విక్రయిస్తూ ప్రభుత్వనిబంధనలను ఉల్లంగిస్తున్నారని ఆరోపించారు. పలు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు పాత బస్సులను తీసుకొచ్చి రంగులు వేసి ఫిట్‌నెస్ లేనప్పటికీకొత్త బస్సులుగా నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అయా పాఠశాలలపై విచారణ జరిపిచర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నందాల శంభయ్యమాదిగ, ఎర్రమాద కుమార్, కుంభంపాటి నాగరాజు,శ్రీకాంత్‌బాబు, సైదరాజు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా విక్రయదారుల అరెస్ట్

### వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జూన్ 27 (ప్రభాతవార్త)*

అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా విక్రయదారుల ముఠాను గురువారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ పట్టణంలోని పవన్‌మోటర్స్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు గంజాయిసేవిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఏపిలోని మాచర్లకు చెందిన బత్తుల కుమారి వద్ద నుండి గంజాయితెచ్చి మిర్యాలగూడ పట్టణంలో ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు తెలిందన్నారు. గంజాయి విక్రయాలను అరికట్టాలని ఎస్‌పి ఆదేశాల మేరకు కుమారితో పాటు పట్టణానికి చెందిన కోటేశ్వర్‌రావు, అశోక్, షాంషేర్, అశోక్‌లను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారి నుండి 2.1 కిలోల గంజాయి, ఒక మొబైల్, 2వేల నగదు, కొన్ని టాబ్లెట్లు స్వాధీనం చేసుకొని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 23మంది అక్రమ రవాణాకు పాల్పడుతుండగాపట్టుకున్నట్లు పేర్కొన్నారు.



కేసును చేధించిన టూటౌన్ సిఐ పి.నాగార్జున, ఎస్‌ఐలు రాంబాబు, ఎస్.కృష్ణయ్య, కానిస్టేబుళ్లు కె.కళ్యాణ్, పి.బాలకృష్ణ, పి.ధనుంజయ, రాగ్యానాయక్, ఎండి అక్బర్‌పాషా, ఎం.రామకృష్ణ, డి.శ్రీనివాస్, హెచ్‌జి డి.శ్రీనివాస్‌లను డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అభినందించారు. ఈ సమావేశంలో ఒన్‌టౌన్, మిర్యాలగూడ రూరల్ సిఐలు సుధాకర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరపతి దర్శనంలో తెలంగాణ ప్రజా ప్రతినిదుల

### రికమండేషన్లు, లెటర్లు బుట్టదాఖలు

### - పట్టించుకోని తిరుపతి దేవస్థాన పాలకవర్గం

### - ఇబ్బంది పడుతున్న తెలంగాణ భక్తజనం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 (ప్రభాతవార్త)*

కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి దైవదర్శనం కోసం తెలంగాణ ప్రాంతం నుంచి ఎంపి, ఎమ్మెల్యేల పైరవి, రికమండేషన్ లెటర్లు బుట్టదాఖలు అవుతున్నట్లు పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. దైవదర్శనం కోసం తెలంగాణ ప్రాంతం నుంచి తిరుపతి వెళ్లి అక్కడ ఉండేందుకు భక్తుల సౌకర్యార్థం ఉండే గదుల కోసం రికమండేషన్ లెటర్లు తీసుకు వెళ్ళినా తెలంగాణ ప్రాంత భక్తులకు చుక్కెదురవుతుందని భక్తులు వాపోతున్నారు. కుటుంబాలతో కలిసి గతంలో స్థానిక ఎంపి, ఎమ్మెల్యేల రికమండేషన్, పైరవీ లెటర్లు తీసుకు వెళితే గదులు ఇచ్చేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉండటం లేదన్నారు. గత ఏపి ప్రభుత్వంలో తెలంగాణ నుంచి వచ్చే సిఫార్సులను దేవస్థాన పాలక మండలి పట్టించుకోవడం లేదని వారు తెలుపుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో తిరుపతి వెంకటేశ్వరుని దర్శనం కోసం వేలాదిగా భక్తులు వెళ్లే క్రమంలో అక్కడ బస చేసేందుకు కుటుంబాలతో వెళ్లేవారు ముందస్తుగా సిఫార్సు లెటర్‌తీసుకెళితే గదులిచ్చేవారని గత కొంత కాలంగా ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం భక్తులుపడుతున్న ఇబ్బందులను తొలగించి ఆలయాల వద్ద బస చేసేందుకు గదులు కేటాయించేలా చూడాలని కోరుతున్నారు.

# విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలి

### సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ, జూన్ 27 (ప్రభాతవార్త)*



ప్రస్తుత వానాకాలం సీజన్‌లో విత్తనాల కొనుగోళ్లలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయడివిజన్ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. గురువారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా లూజ్ సంచుల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని, కొనుగోలు సమయంలో విధిగా రశీదులు పొందాలని, పొందిన రశీదులను, విత్తనాల ఖాళీ సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు దాచి పెట్టాలన్నారు. నాణ్యమైన, మెరుగైన విత్తనాల ఎంపికతో పాటు విత్తన లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, ఆకర్షణీయమైన రంగులు, అదరగొట్టే ప్రచారపుఆర్భాటాలని నమ్మకుండా మంచి విత్తనాలను మాత్రమే ఎంపిక చేసుకొని కొనుగోలు చేయాలన్నారు.

## ఫిట్నెస్ లేని స్కూలు బస్సులను సీజ్ చేయాలి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

భువనగిరి పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, డీఈవోతో కుమ్మక్కై ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకుండా ఐఐటి, మెడిసిన్, ఎంసెట్ కాన్సెప్ట్, టెక్నో అని వివిధ కోర్సుల పేర్లతో బస్సులపై పర్మిషన్ లేకుండా రాస్తున్నందున అటువంటి బస్సులను గుర్తించి సీజ్ చేయాలని టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి జిల్లా రవాణా అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ఆరేపల్లి రాము, జిల్లా అధికార ప్రతినిధి సిద్ద గొని ధనుంజయ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, భువనగిరి పట్టణ కార్యదర్శి సిరికొండ సైదులు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# ఎస్ఎఫ్ఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### -రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

*మిర్యాలగూడ, జూన్ 27 (ప్రభాతవార్త)*



హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సియు)లో ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమంగా పెట్టినకేసులను, విధించిన సస్పెన్షన్‌ను వెంటనే తక్షణమే ఎత్తివేయాలని, వైస్‌ఛాన్స్‌లర్ నియంతృత్వ పోకడలతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందనిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దామెర కిరణ్, నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్‌లు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న విద్యార్థులను సస్పెన్షన్ చేయడం కాకుండా,వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం శోచనీయమన్నారు. తక్షణమే విద్యార్థులపై విధించిన సస్పెన్షన్ రద్దు చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని, ఛలో హెచ్‌సియు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, మండల కార్యదర్శి వీరన్న, సిపాయి, తరుణ్, సాయి, రఘు, మహేష్, కళ్యాణ్, కార్తీక్, కవిత, కావ్య, ప్రసన్న, మధుమతి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రధాతకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, జూన్ 27 (ప్రభాతవార్త)*



విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతతో కూడిన సమాజ సేవ అని భావించి పదుగురికి విద్యాదానం చేసిన విద్యావేత్త వంగాల నిరంజన్‌రెడ్డిఅని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. వేములపల్లి మండల సిపిఐ జిల్లా యాదగిరి కుమారునికి తమ అభ్యాస్ విద్యాసంస్థల ద్వారా పదవ తరగతి వరకు ఉచిత విద్యా వసతి సౌకర్యాలను కల్పించిన విద్యా సంస్థల అధిపతి వంగాల నిరంజన్‌రెడ్డిని సిపిఐఅధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తరగని నిధి విద్య అని, అది ఎంత మందికిపంచితే అంతా విజ్ఞానవంతులు అవుతారని, తమ విద్యాసంస్థల ద్వారా పలువురి పేద విద్యార్థులకు సామాజిక బాధ్యతతో విద్యనందించిన ఆయనఅభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు ఎండి సయ్యద్, జిల్లా యాదగిరి, లింగానాయక్, దళిత నాయకులు వెంకన్న, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మద్దిరాల, జూన్ 27 (ప్రభాతవార్త):

ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన విధంగా ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ అభినందనలు తెలిపారు. గురువారం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో అభినందన సభ నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ లక్ష రూపాయలను 25వేల చొప్పున విడతల వారీగా చెల్లించడం వలన రైతుల మీద వడ్డీ భారం తడిసి మోపడంత అయిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ చేయడం చరిత్రలో నిలుస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఈరోజు వరకు చేసిన అప్పులు 25వేల కోట్లు గత ప్రభుత్వం చేసిన అప్పులకు చెల్లించిన వడ్డీ మొత్తం అధికం. గత ప్రభుత్వంలో 5లక్షల ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పదిలక్షల వరకు పెంచి అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యాన్ని రక్షించి వారి ప్రాణాలను కాపాడుతున్న ప్రభుత్వమని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం, 500గ్యాస్ సిలిండర్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రజలారా రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని



బలోపేతం చేద్దాం, కాంగ్రెస్ పార్టీని బలపరుద్దాం, కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు అంగిరేకుల వెంకన్న, మాజీ సర్పంచ్ ప్రమీల, బోయిని తిరుమలేష్, సాయిబాబా, ఉబ్బని జానీ, వెలుగు వీరన్న, మాజీ ఉపసర్పంచ్ అనిత, డాక్టర్ వెంకటనారాయణ, వి.అంజయ్య, ఎ.సునీత, వి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

## -ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

తుంగతుర్తి, జూన్ 27 (ప్రభాతవార్త):



తుంగతుర్తి మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్‌కె సయ్యద్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అలాగే మండల కేంద్రంలోని షేక్‌లాల్ కుమారుడి తలకు శస్త్ర చికిత్స జరిగింది వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, గ్రామశాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, పెద్దబోయిన అజయ్, కొండరాజు, అక్కినపల్లి రాములు, ఎండి అబ్బుల్, అక్కినపల్లి నరేష్, ఎస్.కె. హుస్సేన్, నారాయణదాసు వెంకన్న, అప్జల్, ఎండీ జిలాని, వంశీ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# దోమలి పద్మ మృతి బాధాకరం

## - ఎంపీటీసీ రమావత్ రాణిరాజు నాయక్

కొండమల్లేపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త):



కొత్త గ్రామానికి చెందిన దోమలి పద్మ మృతి బాధాకరమని కొలుముంతల్ పహాడ్ ఎంపీటీసీ రమావత్ రాణి రాజు నాయక్ అన్నారు. ఆమె హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గురువారం తమ స్వగ్రామమైన కొత్తబా వి గ్రామానికి తీసుకవచ్చారు. ఎంపీటీసీ రమావత్ రాణి రాజు నాయక్ కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాములు ఇద్దరు కలిసి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.8వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. పద్మ మృతి బాధాకరమని ఆమె కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మృతురాలికి ముగ్గురు పెళ్ళికాని కూతుర్లు ఉండడం పిల్లల చిన్నతనంలోనే తండ్రి చనిపోవడం ఇప్పుడు తల్లి చనిపోవడంతో అనాథలుగా మిగిలారని కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లి ఆమె కుటుంబానికి తోడుగా ఉంటామని ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్గం శ్రీను, రమావత్ తిరుపతి, పిల్లి కొండల్, దోమలు వెంకన్న, కృష్ణ, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# ఎల్ఓసీ మంజూరు చేపించిన యూత్

## కాంగ్రెస్ నాయకుడు సతీష్

తిరుమలగిరి (ప్రభాతవార్త):



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి ఏప్రిల్ మండలం వెలిశాల గ్రామానికి చెందిన పల్లె యాకమల్లు గౌడ్‌కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు రూ.2,50,000 మంజూరు చేపించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించడానికి సహకరించిన స్థాని ఎమ్మెల్యే మందుల సామేలుకు, కుంభం సతీష్ గౌడ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

## -తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎస్ఐ విజయ్‌కుమార్

వేములపల్లి (ప్రభాతవార్త):



మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి లక్ష్యం కావాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వేములపల్లి తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్‌లు అన్నారు. గురువారం వేములపల్లి మండలం రావులపెంట, సల్కునూరు, మంగాపురం, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణ, వినియోగం, ఇసుక అక్రమ రవాణ, నెంబర్ ప్లేట్లు లేని వాహనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల రహిత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తున్నందున మండలంలో గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలన్నారు. మండలంలో మత్తు పదార్థాలు విక్రయం చేసిన, వినియోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, అంకపాక రాజు, ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్,27జూన్,(ప్రభాతవార్త):



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన గుండా మురళి కుటుంబానికి గ్రామానికి చెందిన ఏనుగుతల రామచంద్రయ్య ఆర్థిక చేయూతగా 50 కెజీల బియ్యాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యాలమ్మతల్లి గుడి నిర్మాణం జరుగుతున్న సమయంలో మురళి గుడి దగ్గర పని చేశారని, వారి అకాల మరణం బాధాకరమని, మురళి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుతల రాములు, షేక్ అబ్బాస్, ఇరుగు నారాయణ, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బాల్యమిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్,27జూన్,(ప్రభాతవార్త):



అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తమ బాల్య మిత్రునికి చికిత్స నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పెదనెముల గ్రామానికి చెందిన గద్దం వీరస్వామి కుటుంబ సభ్యులకు మండల కేంద్రానికి చెందిన తన తోటి విద్యార్థి, ప్రవాస భారతీయుడు యాస సత్యనారాయణ రెడ్డి అందించిన పదివేల రూపాయలను తోటి విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కల్లెం శంబారెడ్డి, చిప్పలపల్లి రవి, బత్తిని లింగయ్య, మూరగుండ్ల సైదులు, పాల్గొన్నారు.

# మల్సూర్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్,27జూన్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గోల్కొండ విశాఖ తండ్రి గోల్కొండ మల్సూర్ మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. గురువారం మల్సూర్ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మొగుళ్ల వెంకన్న, మొరగుండ్ల సైదులు, ఏనుగు కరుణాకర్‌రెడ్డి, ఉప్పల వీరు యాదవ్ ,కొత్వాల మహేష్, సురేందర్, అనిల్, ఉన్నారు.



# దివ్యాంగులకి దేవుడిచ్చిన ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ ఉన్నత విద్యలో రిజర్వేషన్ ఇచ్చి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు ఆత్మ బంధువు అయ్యాడని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులు కేటావత్ మురళి నాయక్, భువనగిరి నర్సింగరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉన్న విద్యలో 5 పర్సెంట్ రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యాక్ట్ నెంబర్ 49/2016 అనుసరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ పాలనలో మేము ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమాలు చేసిన ఇవ్వలేదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు దేవుడిచ్చిన ఆత్మ బంధువు అని అన్నారు. ఈ కార్యక్రమంలో



యాదాద్రి భువనగిరి జిల్లా దివ్యాంగుల విభాగం నాయకులు కోడిదిలా నరేష్, మురళి నాయక్, నరసింహారావు, అన్వర్, సిద్ధారెడ్డి, మల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచుదాం పర్యావరణాన్ని పరిరక్షించాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మొక్కలను పెంచుదాం పర్యావరణ పరిరక్షించాలని యాక్షన్ ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో గురువారం క్లైమెట్ చేంజ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ.. క్లైమెట్ చేంజ్ వల్ల ప్రపంచంలో పెను ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, గాలి, నీరు కూడా కాలుష్యం అవుతున్నాయని అన్నారు. అంతేకాకుండా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, తద్వారా భూగర్భజలాలు కూడా వేడెక్కుతున్నాయని అన్నారు. ప్రకృతి విపత్తులు పెరిగి వరదలు ఒకవైపు, కరువు ఒక వైపు సంభవించడం జరుగుతుందని అన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎక్కువ నష్టపోతున్నారని, తద్వారా ఆహార పదార్థాల కొరత రానున్నదని అన్నారు. ఇది నియంత్రణ చేయడం కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగాన్ని కూడా అవసరానికి మించి వాడకుండ చూడాలని, అడవులను సంరక్షించుకోవాలని, శబ్ద కాలుష్యాన్ని తగ్గించుకోవాలని, భూమి వేడి తాపానికి గురికాకుండా చూడాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్




జ్యోతి మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల కారణంగా పిల్లలపై పెను ప్రభావం పడుతుందని, చర్మ వ్యాధుల భారిన పడుతున్నారని అన్నారు. అందుకోసం మీ పుట్టినరోజు వేడుకలు జరుపుకునేటప్పుడు తప్పకుండ మొక్కలు నాటి వాటిని పెంచాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కావాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

రాష్ట్రంలో రాక్షస పాలన అంతం కావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏడు నెలలో ప్రజలు 70 ఏళ్ల అరిగోస పడుతున్నారని అన్నారు. ఉద్యమ పరంగా కేసీఆర్ కొత్త రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా అనేక సంక్షేమ పథకాలను సాగించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ లేకుండా సస్యశ్యామలం లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినట్లు అన్నారు. తెలంగాణలో అధ్వాన్న పరిస్థితులు, అబద్ధ కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణను అన్ని విధాలుగా అనగదొక్కియాయని అన్నారు. పోలీస్ వ్యవస్థ చాలా అధ్వాన్నంగా తయారైందని అన్నారు. రాష్ట్రంలో అన్ని అడ్మినిస్ట్రేటివ్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో పూర్తిగా విఫలమైందని అన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఇస్తామన్న పెన్షన్ ఇవ్వడం లేదని అన్నారు. మోసపూరిత ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించినట్లు తెలిపారు. మెగా మోసపూరిత ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించినట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ఏమైందని అన్నారు. గ్రామాల్లో 24 గంటల కరెంటు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇచ్చి పరిశ్రమలు, ఐటీ కంపెనీలను అభివృద్ధిలోకి తీసుకువచ్చారని, ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ వస్తే మంచి జరుగుతుందని ప్రజలు



ఆశపడ్డారు కానీ ప్రజలు ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి పదవి ఉంటుందా ఊడుతుందా అనే భ్రమలో ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటికి వెళ్లి బతిలాడి పార్టీలో చేర్చుకునే కర్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాబోవు కాలంలో తెలంగాణ రక్షణ కోసం కేసీఆర్ మరో ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కల్లూరు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు బద్దు నాయక్, ఏనబోయిన రాజయ్య, ప్రతిభా రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, నాయకులు చాడ కరుణాకర్ రెడ్డి, గుడిపాటి కర్ణాకర్ రెడ్డి, రాచాల ఐలేష్, సాగర్ల పరమేష్ యాదవ్, నారం రెడ్డి, భాస్కర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధులకు వాకింగ్ స్టాండ్‌సను అందజేసిన యూత్ అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో వృద్ధులకు వాకింగ్ స్టాండ్స్‌ను యూత్ కాంగ్రెస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు బాలు యాదవ్ అందజేశారు. వృద్ధులు దైవ సమానులని, మానవ సేవయే మాధవ సేవయని అన్నారు. నరసింహ, రమేష్, జిట్టరాజు, గుండెబోయిన రమేష్, కుమార్, శేఖర్, వల్లపు కిరణ్ పాల్గొన్నారు.






## బీసీల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి ఇవ్వాలి

-భువనగిరి నర్సింగరావు

మోటకొండూర్ ప్రభాతవార్త:



బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మండల పరిధిలోని రాయికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి నర్సింగరావు ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడిలో గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఆలేరు నియోజకవర్గంలో గెలుపొందిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని, ఎల్లమ్మ గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కేటావత్ మురళి నాయక్, మహమ్మద్ అన్వర్, యాదగిరి సిద్ధారెడ్డి, బాలరాజు, కృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెల్లన్ కెల్లర్ జయంతి వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఆదర్శ మూర్తి అసాధారణ ప్రతిభ శాలి, చిన్న తనం నుంచే మూడు రకాల వైకల్యాలను జయించి, అసాధారణ ప్రతిభను కనబర్చిన హెల్లన్ కెల్లర్ జీవితం మనకు ఆదర్శం కావాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుల ధరణి కోట నర్సింహా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో జరిగిన హెల్లన్ కెల్లర్ 144వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్లన్ కెల్లర్ పుట్టుకతోనే చెవుడు, మూగ, అంధత్వం కలిగి ఉన్నా, అధైర్య పడకుండా ఆమె దివ్యాంగుల, మహిళల హక్కుల కోసం కృషి చేసారని, హెల్లన్ కెల్లర్ రచయితగా, సంఘ సంస్కర్తగా చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు జాగిళ్లపురం అయిలయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రం(బంటు గూడెం)కి చెందిన గొల్లన నరసమ్మ అనారోగ్యాలతో మరణించగా గురువారం కుటుంబానికి రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్, గజ్జల రాజు, కర్రె కనకయ్య, పాండువుల బిక్షపతి, గొల్లెన రవి, ఎల్మ రాజు, స్వామి, బిక్షపతి, నర్సింలు, పెంట ఐలయ్య సోమయ్య, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు



నేరేడుచర్ల జూన్ 27 ప్రభాతవార్త

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా 6 గ్యారంటీల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్లలోమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల ఎన్నికల వాగ్దానాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు భూముల రైతులకు పట్టాలిచ్చినవారికి రైతుబంధు, రైతుబీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. దేవాలయ భూముల రైతులకు కూడా సాధారణ కౌలు రైతులకు ఇస్తున్న అన్ని రకాల రాయితీలు ప్రభుత్వం కల్పించాలని అన్నారు. ఇటీవల ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీని ఆగస్ట్ 15 కల్లా పూర్తి చేయాలని, ప్రతి మహిళకు రూ.2500ల ఆర్థిక సహాయం అందించాలని, చేయూత పెన్షన్ రెట్టింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్, మహిళ సమాఖ్య నాయకురాలు నూతనగంటి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు చేపట్టిన నేరేడుచర్ల మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం

## మార్కెట్ కమిటి చైర్మన్‌గా విజయలక్ష్మి, వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



నేరేడుచర్ల జూన్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం గురువారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మం త్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు ఈనెల 24న ఉత్తర్వులు జారీ చేయగా నేడు వ్యవసాయ మార్కెట్ క మిటి కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, శ్రేయోభిలాషుల మధ్య మార్కెట్ కార్యదర్శి సన్నీ సమక్షంలో నూతన వ్యవసాయ మార్కెట్ క మిటి చైర్ మన్‌గా బెల్లంకొండ విజయలక్ష్మి, నర్సింహారావు సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వైస్ చైర్మన్‌గా తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్లు కొడాలి పట్టయ్య, యలంచెరువు బాల్‌రెడ్డి, షేక్ బాలసైదా, నల్లమల రాకేష్, మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అంది రామకృష్ణ, పగిడిపాటి సైదిరెడ్డి, బాందావత్ శ్రీను, దండ సంజీవరెడ్డి, పోలిశెట్టి వినయ్‌కుమార్, గుమ్మడెల్లి సోమయ్యలు బాధ్యతలు స్వీకరించారు. నేరేడుచర్ల, పాలకవీడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, ఎన్.వి.సుబ్బారావు, జడ్పీటిసి రాపోలు నర్సయ్య, పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, బెట్టతండా మాజీ సర ్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్‌లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడిఏ సంధ్యారాణి, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ మలిగిరెడ్డి రమణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రణపంగు నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తలూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా రామారావు, తా ళ్ల రామకృష్ణారెడ్డి, కరణం పాండయ్య, సప్పిడి నాగిరెడ్డి, భరత్, కట్టా కృష్ణారావు, కొడాలి భాస్కర్‌రావు, ఆకారపు వెంకటేశ్వర్లు, సిద్దపంగ రామకృష్ణ, పెరుగు నాగరాజు, అజయ్, రవి, యామినీ వీరయ్య, తాళ్ల వెంకటరెడ్డి, కత్తి శ్రీనివాసరెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, తోట శ్రీను, లీలామానుష్‌రెడ్డి, తాళ్ల రవీందర్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, గుంటూరు శ్రీను, మామిడి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ లేని పాఠశాలలు, ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

## -ఫైర్ ఆఫీసర్‌కు డివైఎఫ్ఐ నాయకుల వినతి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణం, నియోజకవర్గ పరిధిలో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ ఆస్ప త్రుల్లో ఫైర్ సేఫ్టీ లేని వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం డివైఎఫ్ఐ నాయకులు ఫైర్ ఆఫీసర్ పశ్య సుబ్బరామిరెడ్డి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్య్యదర్శి కామళ్ల నవీన్ మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు 4, 5 అంతస్తుల్లో విద్యార్థు ్లకు చదువులు చెప్పేందుకు భవనాలు నిర్మించుకున్నారని కానీ ఈ భవనాల్లో ఫైర్ ప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన ఫైర్ సేఫ్టీ నివారణలు శూన్యమన్నారు. ముఖ్యంగా హుజూర్‌నగర్ పట్టణంలోని అనేక పాఠశాలల్లో ఫైర్ అనుమతులు లేవన్నారు. గ్రీన్ ఉడ్ స్కూల్, వెంకటేశ్వర హాస్పటల్‌తోపాటు సినిమా థియేటర్లలో కూడా ఫైర్ సేఫ్టీ యంత్రాలు లేకుండా నడిపిస్తున్నారని వివరించి చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, నాయకులు గొబ్బె అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



# చదరంగం పోటీలో గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా చెస్ పోటీలో ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్దుమరెడ్డి గురువారం తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడలో జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహించిన మేకల అభినవ్ మెమోరియల్ చెస్ పోటీలో అండర్ -7 విభాగంలో 2వ తరగతి చదువుతున్న బి.జైశ్వరణ్ 1వ బహుమతి, అండర్ 15 విభాగంలో 9వ తరగతి విద్యార్థి పి.విశ్వ 2వ బహుమతిని సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్ తుమ్మ సరిత, కరస్ప ్రండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపల్ రాజారెడ్డి, వా ్యయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులంతా ఆరోగ్యమును ఇచ్చే ఆహారమునకు సంబంధించిన పంటలను పండించాలి

మేళ్లచెరువు జూన్ 27 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాసగౌడ్ మాటాడుతూ రైతులంతా ప్రజలకు ఆరోగ్యమును ఇచ్చే పోషక ఆహారములు గల పంటలు పండించాలని కోరారు. రైతులు ముఖ్యంగా పండించే వరి, పత్తి, మిర్చితోపాటు రాగులు, సజ్జ లు, జొన్నలు, ఉలవలు, కందులు, పెసలు ఇలాంటి వివిధ రకాల ఆహారములకు సంబంధించిన పంటలను పండించేందుకు శ్రద్ధ చూపాలన్నారు. వీటితో పాటు మామిడి, అరటి, బొప్పాయి, నిమ్మ, జామ ఇంకా అనేక రకాల ముఖ్యమైన పండ్లను పండించే విధంగా పండ్ల తోటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీటితో పాటు అన్ని రకాల ఆకుకూరలు, టమాట, బీర, దోస, సొర, కాకర ఇంకా వివిధ రకాల కూరగాయలను పండించేందుకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే రైతులకు ఆదాయం పెరుగుతుందని, ఆర్థికంగా బలపడవచ్చ ్చని అన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక గురించి, పచ్చిరొట్ట ఎరువుల గురించి, ఎరువులు, పురుగుమందుల వాడకం గు రించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించే ముఖ్యమైన విషయాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో రైతుల సంఘం నాయకు లు, వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు జూన్ 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవము, సహస్రనామ అర్చనలు, హారతులు, పారాయణములు, పంచామృత అ భిషేకములు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపా క శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు బ్యాంకు రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేయాలి

మేళ్లచెరువు జూన్ 27 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన రైతు సంఘాల సిపిఎం, సిఐటియు సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నేటి వరకు ఉన్న బ్యాంకులో ఉన్న రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేసి రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 2018 నుంచి తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ చేస్తామని, 2018 కన్నా ముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయడం సాధ్యం కాదని రక రకాల కండిషన్లను రకరకాల రూ ల్స్‌ను పెట్టడం భావ్యం కాదని, రైతు పేరుతో బ్యాంకులో ఉన్న రుణాల మొత్తాన్ని మాఫీ చేయాలని కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో వెంకటరెడ్డి, శంభిరెడ్డి, అశోక్, శ్రీనివాస్, నర్సింహారావు, రామిరెడ్డి, సైదానాయక్, ఉస్మాన్, లక్ష్మమ్మ, మరియమ్మతోపాటు అన్ని గ్రామాలకు చె ందిన రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపక పోస్టు నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భీమార్జున్‌రెడ్డి గురువారం తెలిపారు. పిజిలో 55 శాతం మార్కులు ఉండటంతోపాటు సెట్, నెట్, పిహెచ్‌డి వంటి అదనపు అర్హతలుండి బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అర్హులైన అభ్యర్థులు జులై 5వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఉన్నత విద్యాశాఖ కమీషనర్ నిర్దేశించిన ఉత్తర్వులకు లోబడి నియామకం ఉంటుందని తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**తిరుమలగిరి సాగర్, జూన్ 27, ప్రభాతవార్త:**
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండలం బోయగూడెం గ్రామంలో ఎంసీకేఆర్ యువసేన అధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అరోగ్యవంతమైన సమాజాన్ని క్రీడామైదానం నుంచే ప్రారంభమవుతుందన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. అపంతనం అయన క్రికెట్ అడి యువకులను ఉత్సాహ పరిచారు. బోయగూడెం, రాజవరం జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్‌కు అయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లి పెద్దిరాజుయాదవ్, మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, మాజీ బీఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీవీ రమణరాజు, మాజీ సర్పంచ్ వంగూరి కృష్ణప్రసాద్, మాజీ సర్పంచ్ వంగూరి రేణుక, బుజ్జయ్య, గరికేనట్‌తండా ఉప సర్పంచ్ కిషోర్‌నాయక్, రైతుబంధు సమితి కో అర్డినేటర్ కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మాలె సత్యంరెడ్డి, దుర్గారెడ్డి, ఎంసీకేఆర్ యువసేన నాయకులు రవీంద్రచారి, గద్దమీది నాగార్జున, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, పాదిల మల్లయ్య, శ్రావణ్‌కుమార్, లింగాల రవి, కోరె రమేష్, జలెందర్‌రెడ్డి, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నాగారం 27 ప్రభాతవార్త**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్ఐ పి.వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసగాళ్లు అనేక రకాల కంపెనీల పేరుతో మోసపూరిత మెసేజ్‌లు పంపించి ప్రలోభాలకు గురి చేసి మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులు మొత్తం ఖాళీ చేస్తారని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని ఎవవరికి ఓటిపి చెప్పకూడదని సూచించారు. ఫోన్ నెంబర్ల పైన లాటరీ తగిలిందని చెప్పి మోసం చేయడానికి చూస్తారని వారిని గుర్తించి వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్ఐ వెంకటరాములు, కానిస్టేబుల్ నారాయణరెడ్డి, హోంగార్డు వీరన్న, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో చిర్రగూడూర్ లింక్ రోడ్డుకు జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ రూ.9.73లక్షల నిధులతో నిర్మించిన కల్వర్టు, నూతనంగా వేసిన సీసీ రోడ్డును గురువారం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తను పనిచేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జ్యోతి అయోధ్య, ఎంపీపీ అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ యాకోబు రెడ్డి, డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, నాయకులు చౌగోని సత్యం గౌడ్, పూలపల్లి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈటలను కలిసిన సంతోష్

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



మల్కాజ్గిరి పార్లమెంటు సబ్యులు ఈటల రాజేందర్‌ను పార్లమెంటు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి లోక్సభ స్పీకర్‌గా హోమ్ బిర్లను ఎన్నికైనందుకు గురువారం సూర్యాపేట జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి సంతోష్ నాయక్ న్యూఢిల్లీలో కలిసి అభినందించారు.

# ఫిట్నెస్ లేని బస్సులు రోడ్డు మీదకు వస్తే చర్యలు తప్పవు

## జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్

**తిరుమలగిరి ప్రభాతవార్త:**




తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో పర్మిషన్ లేని స్కూల్ బస్సు సీజ్ చేయడం జరిగింది. సూర్యాపేట జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు మున్సిపాలిటీ కేంద్రంలో స్కూల్ బస్సులను తనిఖీలు చేశారు. అందులో ఫిట్నెస్ పొల్యూషన్ అన్ని పరిశీలించి అందులో వశిష్ట స్కూలుకు సంబంధించిన బస్సు సీట్ చేయగా మాంటిసోరు బస్‌ని ఫిట్నెస్ లేని కారణంగా ఫైన్ రాశారు. ఆయన తెలిపారు. స్కూల్ బస్సులే కాక ప్రైవేట్ వాహనాలు ఏవైనా ఫిట్నెస్ లేకుండా రోడ్డుమీదకి వస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఎవరైనా లైసెన్సులు లేకుండా వామణాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. మైనర్లకు మోటార్ సైకిల్లు ఇవ్వకూడదని, చ్చిన ఎడల వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష పడుతుంది అని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌ను అనుసరించి వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరూ లైసెన్సు ఇన్సూరెన్స్ పొంది ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డు కోటేశ్వరరావు పాల్గొన్నారు.




# శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**శాలిగౌరారం ప్రభాతవార్త:**



శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కా ర్యవ ర్గం ను(2024-2025) ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. అధ్యక్షులుగా డెంకల సత ్యన ారాయణ, ప్రధాన కార్యదర్శిగా మారోజు వెంక టాచారి, కోశా ధికారిగా వడ్లకొండ బిక్షం, ఉపాధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి, రాపాక రాజు, సలహాదారులు రామడుగు వెంక టామశర్మ, ఆకవరం అశోకచారి, నిమ్మల ఆం జనేయులు, లీడర్ షిప్ మెంబర్‌గా గుజలాల్ శేఖర్ బాబు, మెంబర్ షిప్ మెంబర్‌గా చిర్రబోయిన శ్రీనివాస్, సర్వీస్ మెంబర్‌గా బచ్చు ఆంజనేయులు, మార్కెటింగ్ మెంబర్‌గా మురారిశెట్టి కరుణాకర్, ఎక్స్ టెన్షన్ మెంబర్‌గా యంగలి రామకృష్ణ, మహిళా ప్రతినిధిగా యారాల పద్మ, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా మారం వేణుగోపాల్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో లయన్స్ పెద్దలు ఎర్ర శంబులింగా రెడ్డి, రావిరాల అశోక్, బాణాల రాంరెడ్డి, గంట అంజిరెడ్డి, బుడిగె శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రమోషన్‌లలో భాగంగా జాయిన్ అయినా పిఎస్ హెచ్‌ఎంగా సోమయ్య

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌జీటీ టూ స్కూల్ అసిస్టెటంట్, పిఎస్ హెచ్‌ఎంగా ప్రమోషన్‌పై ప్రాథమిక పాఠశాల వెలిశాల ఉపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య ఎల్‌ఎఫ్‌ఎల్(పీఎస్ హెచ్‌ఎం)గా పదోన్నతిపై ఎంపీపీ ఎస్ అనంతరం పాఠశాల విధులలో గురువారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు రెండు జతల ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారు అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ పాల్గొన్నారు.

# బ్రహ్మ కమలాలతో రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**
మోత్కూర్ 10వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి గురువారం బ్రహ్మ కమలాలతో మోత్కూరు శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందన పరిమళాలు వెదజల్లే దైవిక పుష్పం బ్రహ్మ కమలాలతో రామలింగేశ్వరుడికి పూజలు చేయడం చాలా సంతోషంగా ఉందని కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. తమ ఇంటిలో పెంచుకుంటున్న బ్రహ్మ కమలాల చెట్టు నుండి పుష్పించిన పూలతో పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, యూపీఎస్ ఎస్ఎంసీ మాజీ చైర్మనన దండ్ల కళ్యాణ్ పాల్గొన్నారు.

# ఆదుకుంటాం.. అండగా ఉంటాం



**- గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరుస్తాం**

**- పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :**
పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని అన్నిరకాలుగా అదుకుంటామని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని బావికూనవరం గ్రామంలోని పద్మశ్రీ సకిని రామచంద్రయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం పద్మశ్రీ రామచంద్రయ్యకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని ప్రకటించారని అన్నారు. ఆ ప్రకటించిన ప్రకటనలు, జీవోలు కాగితాలకు పరిమితం అయ్యాయన్నారు. ఆనాటి ప్రభుత్వం మాటలకు పరిమితమయ్యింది తప్ప చేతల్లో లేదన్నారు. ఇంటి స్థలం, రూ.కోటి ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడానని, జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందని, ఆనాటి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను ఈనాటి ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో 462 గజాల భూమి ఇస్తామని, డాక్యుమెంట్ కూడా రెడీ ఉందని అన్నారు. దశదిన కర్మలు అయిన వెంటనే వారి సతీమణికి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జాలె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్‌నాయక్, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, విజయాబాయ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్యకు నివాళులర్పించిన మంత్రి సీతక్క



మణుగూరు మండలం బావికూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క వారి కుటుంబసభ్యులను పరామర్శించి, పద్మశ్రీ సకిని రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గురుపౌర్ణమి ఉత్సవాల బ్రోచర్ విడుదల

**ఖమ్మం కల్చరల్, జూన్ 27, ప్రభాతవార్త:**
నగరంలోని గాంధీచౌక్‌లోని వరప్రదాత షిరిడి సాయి మందిరంలో జూలై 11 నుండి 21వరకు గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని గురువారం బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఆరోపెల్లి నిరంజన్, కోశాధికారి కురువల్ల వెంకట జగన్ మెహన్‌రావు, ప్రసాద్, సూర్యనారాయణ, కుసుమ శ్రీనివాస్, బుడిగం రమేష్, శ్రీను, ఇంద్రగంటి కిరణ్ అయ్యగారు పాల్గొన్నారు.

# దరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం

**ఖమ్మం ప్రభాతవార్త:**



జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసినట్లు అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధరణి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని, తదనుగుణంగా కార్యచరణ చేస్తున్నట్లు తెలిపారు. తహాశీల్దార్లు, ఆర్డీవోలు, తమ తమ లాగిన్‌లో ఉన్న ఫైళ్ల పరిశీలన త్వరితగతిన పూర్తికి ఆదేశాలు ఇచ్చి, రోజువారి పరిష్కార పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. తహాశీల్దార్ల పరిశీలన తర్వాత ఆర్డీవోల లాగిన్, అక్కడి నుండి అదనపు కలెక్టర్ లాగిన్‌కి వస్తాయని, ఫిజికల్ ఫైళ్ల పరిశీలన చేసి, కలెక్టర్‌కు పరిష్కారానికి ఫార్వార్డ్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.



# బస్టాండ్లలో షాపులకు ఫైన్

**అధిక ధరలకు వస్తువులను అమ్మితే కఠిన చర్యలు**

**ఖమ్మం, జూన్ 27, ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న దుకాణాల్లో వాటర్ బాటిల్లు, తినుబండారాలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ ఉండటంతో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికుల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. 20రూపాయలకు విక్రయించాల్సిన వాటర్ బాటిల్ ఏకంగా 30రూపాయలకు విక్రయిస్తున్నారంటే దోపిడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దోచుకోవడమే పనిగా పెట్టుకున్న దుకాణాల నిర్వహకుల తీరుపై వినియోగదారులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వటంతో నిబంధనలు పాటించని దుకాణదారులకు జరిమానా విధించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న అన్ని ఆర్టీసి బస్టాండ్లలో నిబంధనలు పాటించని దుకాణాలపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి జరిమానాలు విధించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దుకాణాలకు జరిమానా విధించారు. బస్టాండ్లలో అధిక ధరలకు వస్తువులను అమ్మితే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేయొద్దు



**క్రైం ఖమ్మం, జూన్ 27,ప్రభాతవార్త:**
ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలపై డ్రైవింగ్ చేయవద్దని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో అధికసంఖ్యలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఈ రోజు ట్రాఫిక్‌పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని రిక్కాబజార్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మోటర్ వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్‌తో జరుగుతున్న ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని మైనర్‌డ్రైవింగ్‌పై స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కఠినంగా వ్యవహరిస్తూ మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై వాహనాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులపై వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికైన సందర్భంగా భద్రాద్రి రామయ్యను మొక్కలు సమర్పించుకున్నారు. భద్రాద్రి చేరుకున్న మల్లన్నకు స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకోగానే అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు.





అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# నగర మాలమహానాడు కమిటీ ఎన్నిక

**కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త:**





నగరంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరం మల్లయ్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా తలారి రాధాకృష్ణని గురువారం నియమించినందుకు పెద్దలు గుంతేటి వీరభద్రం, పల్లా రాజశేఖర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కమిటి సభ్యుల మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# నేడు మంచుకొండ ఫీడర్లో విద్యుత్ నిలుపుదల

**రఘునాథపాలెం, జూన్ 27, ప్రభాతవార్త:**
జిల్లా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ ఆదేశాల మేరకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల నిలుపుదల ఉంటుందని మంచుకొండ ఏఈ పోలూరు సతీష్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ ఫీడర్ నందు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తులు దృష్ట్యా సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఫీడర్ మీద ఉన్న వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**వనమహోత్సవానికి మొక్కలు సిద్ధంగా ఉంచండి**

**అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి**

**మంచిగా పనిచేసే సిబ్బందికి గుర్తింపు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త సూర్యాపేట:

ఆరోగ్య రహిత జీపీలుగా తీర్చిదిద్దటమే మన ముందున్న లక్ష్యమని, అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, జిపి కార్యదర్శులు, మెడికల్ అధికారులతో జీపీలపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలైనందున జిపిలలో ఎక్కడకూడా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు కలిసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే అన్ని పిహెచ్‌సిలలో మందులు, టెస్టింగ్ కిట్స్, వైద్యాధికారులు అందుబాటులో ఉండి వచ్చే రోగులకు వైద్య సేవలందించాలని సూచించారు. జిల్లాలో వచ్చే జూలై ఒకటి నుండి వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభం కానున్నందున జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాలని, అన్ని నర్సరీలలో మొక్కల వివరాలు అందించాలని సూచించారు. మహిళ శక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. మంచిగా పనిచేసే అధికారులకు, సిబ్బందికి అండగా ఉంటానని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండి విధులు నిర్వహించకపోతే అట్టి వారిపై చర్యలు తీసుకుంటానని, ఆకస్మికంగా గ్రామపంచాయతీలు పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, పిడి మధుసూదన రాజు, డిపిఓ సురేష్ కుమార్, ఏడీఎంహెచ్ఓ నిరంజన్, ఎంపీడీఓలు, కార్యదర్శులు, ఎంపీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా వెంకటేశ్వరస్వామి శోభాయాత్ర




హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 27 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీగోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామివారి శోభాయాత్ర గురువారం పట్టణంలో భారీ భక్తజన సమూహం మధ్య నిర్వహించారు. శోభాయాత్రలో భాగంగా శ్రీవారు, అమ్మవారిని సూర్యప్రభ గరుడ చంద్రప్రభ కల్పవృక్ష సింహ గజ శేష హంస వాహనాల మీదఆళ్వారులను నగర వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో విశేష అభిషేకాలు, చక్రస్నానం, తీర్థప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, పుష్పయాగం , స్వామి, అమ్మవార్లకు పవళింపుసేవ అత్యంత వైభవంగా నిర్వహించడంతోపాటు పట్టణంలో జరిగిన శోభాయాత్రలో మహిళ భక్తులు ప్రత్యేకంగా కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ వెంకటనారాయణగౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, గౌరవ అధ్యక్షుడు దేవరం రవీందర్‌రెడ్డి, ముస్కుల నర్సిరెడ్డి, మహిళ భక్త బృందం, పట్టణ ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సూచిక బోర్డుల జాడెక్కడ...?

**అయోమయంలో ప్రయాణికులు**

రామన్నపేట, జూన్27 ప్రభాతవార్త

సంబందిత ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపంతో మండల కేంద్రంలో జరుగుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో గుత్తేదారు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం అడుగడునా కనబడ్తుందని స్థానికంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా విస్తరణ పనులు చేపడ్తున్న క్రమంలో గతంలో అధికారులు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను గుత్తేదారు తీసివేసి పడేసినట్లు, అవి నేటికీ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు నుండి రామన్నపేట-సిరిపురం వెళ్ళే రహదారి వరకు ఈ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ రామన్నపేట నుండి జనంపల్లి, కక్కిరేణి, ఉత్తటూరు వైపుకు వెళ్ళే మార్గాన్ని తెలియజేస్తూ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు, స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట నుండి వెళ్ళే రహదారి కొమ్మాయిగూడెం, పెద్దకాపర్తి నుండి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి వరకు వెళ్ళే సూచిక బోర్డును, స్థానిక రైల్వే స్టేషన్‌కు వెళ్ళాల్సిన మార్గాన్ని సూచించే బోర్డును ఇవే కాకుండా పలు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బోర్డులను గుత్తేదారు తొలగించి నేటికి వాటిని తిరిగి ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు చొరవతీసుకుని సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.




# వసతి గృహాలను తనిఖీ చేసిన జెడ్పీ సిఇఓ



బీబీనగర్, జూన్ 27 ప్రభాతవార్త

బీబీనగర్ మండలంలోని జ్యోతిరావు పూలే బిసి వసతి గృహం, ఎస్సీ వసతి గృహం, నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి గురువారం సందర్శించి పరిశీలించారు. వసతి గృహాల్లోని తరగతి గదులు, భోజనం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎఇ తదితరులున్నారు.

# చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్, జూన్ 27 ప్రభాతవార్త

చౌటుప్పల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా మరోసారి చింతల దామోదర్‌రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పలు ఆరోపణలపై సహకార సంఘం చైర్మన్‌తో పాటు ఆరుగురు డైరెక్టర్లను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. దీన్ని సవాల్ చేస్తూ చింతల దామోదర్‌రెడ్డి కోర్టును ఆశ్రయించడంతో తిరిగి పాత పాలకవర్గంను కొనసాగించాలని కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు గురువారం పాత పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే తనపై అధికారుల ఒత్తిడి పెంచి తన ప్రతిష్టకు ఆటంకం కలిగించాలని చూశారన్నారు. కాగా సహకార సంఘం చైర్మన్‌గా దామోదర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు.



# యాదాద్రిపవర్‌ప్లాంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

మిర్యాలగూడ, జూన్ 27 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రిపవర్ ప్లాంట్‌లో సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని మిర్యాలగూడ అర్డీఓ జి.శ్రీనివాస్‌రావుని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అదేశించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి అయన పవర్‌ప్లాంట్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అయన పవర్‌ప్లాంట్ పనుల పురోగతిని వైటిపిఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణ పనుల పురోగతి, పనులు జరుగుతున్న తీరును స్వయంగా కలియతిరిగి పరిశీలించారు. ప్లాంట్ నిర్మాణ పనుల లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన చర్యలు, భూ సేకరణ చెల్లింపులు, బకాయిలపై అవసరమైన చర్యలు చేపట్టాలని అర్డీఓను అదేశించారు. అదే విధంగా పవర్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికుల అరోగ్య పరిస్థితులపై పలు వార్తాపత్రికల్లో వస్తున్న కథనాలపై స్పందించిన అయన వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, వైటిపిఎస్ డిఎస్‌పి తదితరులు పాల్గొన్నారు.